




తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ






సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం 23, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ.6/-



## సిరిసంపదలు ఉన్న తెలంగాణని దోచుకోవడానికి కొందరు సిద్ధమవుతున్నారు

**యువత రాజకీయంగా సామాజికంగా చైతన్యం కావాలి**
**మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హితవు**

వివరాలు 8లో..

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై వాడీవేడి చర్చ

- రూ.8,029 కోట్లకుపైగా విడుదల : మంత్రి సీతక్క
- గత ప్రభుత్వం బకాయిలు దశలవారీగా విడుదల
- అప్పటి కాంగ్రెస్ రూ.రెండు వేల కోట్లు బకాయిలు : హరీశ్‌రావు
- టీ ఫైడ్ కింద 45 శాతం రాయితీ: మంత్రి శ్రీధర్‌బాబు



అక్షర విజేత, హైదరాబాద్:

తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఎనిమిదో రోజు శనివారం ఉదయం ప్రారంభమయ్యాయి. ప్రధానంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ పై వాడీవేడీ చర్చ జరిగింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 8,029 కోట్లకుపైగా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు రూ. 5,520.60 కోట్ల బకాయి ఉందని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 4,341 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టిందన్నారు.

-మిగతా 2లో

## దావత్ ఏ ఇఫ్తార్‌ను ఘనంగా నిర్వహించండి



**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశం**

వివరాలు 2లో..



## రోడ్డు అంటే ఇలా... ఉండాలని చూపిస్తాం

**బీఆర్ఎస్ కు మంత్రి కోమటిరెడ్డి సవాల్**

అక్షర విజేత, హైదరాబాద్:

బీఆర్ఎస్ హయాంలో మాజీ ఆర్అండ్‌బీ శాఖ మంత్రి చేసిన ఘన కార్యం తమకు తెలుసునని ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఉదయం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ వ్యాప్తంగా 29 వేల కిలో మీటర్ల రోడ్లు ఉన్నాయని, పదేళ్లలో ఆరు వేల కిలోమీటర్లు రోడ్లు వేశారని తెలిపారు. పదేళ్లలో రూ. 3900 కోట్లు ఆర్ అండ్ బీకి కేటాయించిగా నాలుగు వేల కోట్లు లోన్స్ తీసుకున్నారని అని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, ప్రశాంత్ రెడ్డి వస్తే చూపిస్తామన్నారు. హరీశ్‌రావు మాట్లాడుతుంటే బాధ వేస్తోందన్నారు.

-మిగతా 2లో



## రెవెన్యూ శాఖలో 10,954 పోస్టులు మంజూరు




అక్షర విజేత, హైదరాబాద్

గ్రామ పరిపాలనను మరింత పటిష్టం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖలో కొత్తగా 10,954 గ్రామ పాలనా అధికారుల పోస్టులు మంజూరు చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఈ పోస్టులు మంజూరు చేస్తే తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. మాజీ వీఆర్వోలు , మాజీ వీఆర్ఏ ల నుంచి ఆప్షన్లు తీసుకుని వీటి నియామకాలు చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన తదుపరి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖను ఆర్థిక శాఖ కోరింది.

## కేంద్రం బిగ్ బ్రదర్‌లా ఉండాలి.. బిగ్‌బాస్‌లా కాదు



వివరాలు 2లో..



# హక్కుల కోసం తెలంగాణ నుంచి ఉద్యమ పొలికేక

**బహుజనల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమ అవసరం**
**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

సాగు నీరందక ఓవైపు పంటలు ఎండుతుంటే పాలకులు సిగ్గులేకుండా చూస్తూ కూర్చుంటారా ? రైతులంటే కాంగ్రెస్ నాయకులకు ఎందుకింత నిర్లక్ష్యం ? ఉద్యమాలతో కాంగ్రెస్ కళ్లు తెరిపించాల్సిన సమయం ఆసన్నమైందని అందుకు జాతీయస్థాయి ఉద్యమంలో తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ముందుంటుందని శనివారం కొమురవెల్లిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. హక్కుల కోసం తెలంగాణ నుంచే ఉద్యమ పొలికేక మొదలైందని, భవిష్యత్తులో దేశవ్యాప్తంగా బీసీ హక్కుల కోసం జరగబోయే ఉద్యమం కూడా తెలంగాణనుంచే మొదలవుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బహుజనుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సి అవసరం ఉందని, దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమంలో తెలంగాణ జాగృతి, యునైటెడ్ ఫూలే ఫ్రంట్ మొదటి వరుసలో ఉంటాయని అని ప్రకటించారు. శనివారం నాడు సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని ఎమ్మెల్సీ కవిత దర్శించుకున్నారు.

-మిగతా 2లో

## భర్త నాలుక కొరికేసిన భార్య..!

అక్షర విజేత, హైదరాబాద్

భార్యాభర్తల మధ్య గొడవలు సహజమే. చాలామటుకు ఇలాంటి గొడవలు వెంటనే సమసిపోతుంటాయి. కానీ కొందరు దంపతుల మధ్య మాత్రం తీవ్ర స్థాయికి చేరుకుంటాయి. తాజాగా రాజస్థాన్‌లో అలాంటి గొడవే జరిగింది. భర్తతో గొడవపడిన ఓ మహిళ ఏకంగా అతని నాలుకలోని కొంత భాగాన్ని కొరికిపారేసింది. అతను నాలుక ముక్క పట్టుకుని ఆస్పత్రికి పరుగులు తీసేలా చేసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. రాజస్థాన్ రాష్ట్రం ఝులావర్ జిల్లాలోని బకానీ పట్టణానికి చెందిన కన్హయలాల్ సైన్ (25), రవీనా సైన్ (23) ఇద్దరూ భార్యాభర్తలు. పట్టణానికి సమీపంలోని సునేల్ గ్రామానికి చెందిన రవీనా సైన్‌ను ఏడాదిన్నర క్రితమే కన్హయలాల్ సైన్ వివాహం చేసుకున్నాడు. అయితే పెళ్లయిన దగ్గర నుంచి ఇద్దరి మధ్య నిత్యం గొడవలే జరుగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం రాత్రి కూడా భార్యాభర్తలు గొడవపడ్డారు.





# హక్కుల కోసం తెలంగాణ నుంచి ఉద్యమ పొలికేక







ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్రకు ఎమ్మెల్సీ కవిత సంఘీభావం వ్యక్తంచేశారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ "బీసీ బిల్లులు ఆమోదం పొందితే మొక్కు చెల్లించుకుంటానని గతంలో ప్రకటన చేశాను. చట్టసభలు బిల్లలు ఆమోదించిన నేపథ్యంలో కొమురవెల్లిలో మొక్కు చెల్లించుకున్నాను. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గి వేర్వేరు బిల్లును పెట్టింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులు ఆమోదం పొందిన రీత్యా ప్రభుత్వం తదుపరి అడుగు వేయాలి. చట్టాలను కేంద్రం నుంచి ఆమోదించుకొని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలి. రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బిల్లులను కేంద్రం ఆమోదించడానికి ప్రభుత్వం ప్రయత్నించాలి. ఆమోదించిన చట్టాలను ఎవరైనా కోర్టుల్లో సవాలు చేస్తే ప్రభుత్వం గట్టిగా కొట్లాడాలి" అని కవిత పేర్కొన్నారు. దేశంలో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు కల్పిస్తున్న రాష్ట్రాలు తెలంగాణతో సహా దాదాపు 10 ఉన్నాయని, ఈడబ్ల్యూస్ రిజర్వేషన్లు అమలైన తర్వాత తెలంగాణలో 54 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలిగిపోయిన నేపథ్యంలో కోర్టుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా వాదించాలని, రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే బీసీలకు అన్యాయం జరుగుతుందని తొలి నుంచి వాదిస్తున్నాం అని తెలిపారు.అసెంబ్లీ అవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమాజం పరిణితి చెందుతున్నా కొద్ది విస్మరించిన వర్గాలు ఒక్క చోటుకు రావాల్సిన అవసరం ఉందని, రాజ్యాంగ హక్కుల కోసం పోరాటం చేయాలని అన్నారు. బీసీ బిల్లులు అంటే. ఆ ఒక్క వర్గం లొల్లి కాదు. ఇది అందరి లొల్లి అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కొమురవెల్లి మలన్నకు ప్రభుత్వం తరఫున కేసీఆర్ 130 ఎకరాల మాన్యం భూమిని అందించారని, కేసీఆర్ హయాంలో కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. కొమురవెల్లి అభివృద్ధి కోసం బీఆర్ఎస్ హయాంలో చేసిన ఖర్చు రూ 50 కోట్లు అని, తెలంగాణ రాష్ట్రానికి వరప్రదాయని అయిన ఒక రిజర్వాయర్ కు మలన్న సాగర్ అని పేరు పెట్టుకోవడం జరిగింది అని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. మరోవైపు, మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి కుట్ర చేశాయని, ఆ రెండు ప్రాజెక్టులు కలిసి మేడిగడ్డపై దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. ముఖ్యంగా బ్యారేజీకి పర్రెపట్టిందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించడం, ఆ మరుసటి నాడే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్డీఎస్ఏ ను పంపించడం వంటివి జరిగాయని గుర్తు చేశారు. మరి ఎస్ఎల్బీసీ టన్నల్ ప్రమాదం జరిగి నెల రోజులు గడుస్తున్నా ఎన్డీఎస్ఏ వాళ్లు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న కుట్రను ప్రజలు గమనించాలని కోరారు. కాళేశ్వరం నీళ్లు వినియోగించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పొలాలను ఎండబెడుతూ రైతుల నోట్లల్లో మట్టికొడుతున్నదని ధ్వజమెత్తారు. లక్షాలది ఎకరాలు ఎండిపోతున్నా సిగ్గులేకుండా కాంగ్రెస్ నాయకులు చూస్తూ కూర్చున్నారు తప్పా రైతుల కష్టాలను చూడడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ కళ్లు తెరిపించడానికి రామగుండం నుంచి రగల్ జెండా ఎత్తుకొని కోరుకంటి చందర్ వచ్చారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేస్తేనే తెలంగాణ వచ్చిందని, ఇప్పుడు కూడా కాంగ్రెస్ పై పిడికిలి ఎత్తి పోరాటం చేస్తేనే పొలాలకు నీళ్లు వస్తాయని అన్నారు. నీటి కోసం పాదయాత్ర చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కృషి అభినందనీయమన్నారు. "ఒకప్పుడు తలాపున పారేటీ గోదారి... మన బతుకులు ఎడారి అని పాడుకున్న తెలంగాణను కేసీఆర్ గారు గోదావరి నీటితో చెరువును నింపి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారు. ఎండకాలంలో కూడా చెరువులు మత్తడి దుంకేలా గోదావరి నీటిని కేసీఆర్ సద్వినియోగం చేశారు" అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం వల్లనే గోదావరి జలాలను ప్రతీ ఇంటికి చేరాయని స్పష్టం చేశారు. కొమరవల్లిలో జరిగిన కార్యక్రమంలో జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ బొల్ల శివశంకర్, యుపిఎఫ్ నేతలు ఆలకుంట్ల హరి, గోపు సదనందు, కొట్టాల యాదగిరి, గురిగి నరసింహ, ఎత్తరి మారయ్య, ఆర్వి మహేందర్, విజేందర్ సాగర్, ఏల్చల దత్తాత్రేయ, కీర్తలత గౌడ్, రాజమళ్ళ బాలకృష్ణ, హమాలీ శ్రీనివాస్, ఎమ్మెస్ నరహరి, కోల శ్రీనివాస్, డి నరేష్ కుమార్, అశోక్ కుమార్ యాదవ్, డి కుమారస్వామి, ప్రవీణ్ వంజరా, భాస్కర్ యాదవ్, లోడంగి గోవర్ధన్ యాదవ్, లింగం, కందాల మధు సాల్వా చారి, వీరన్న , రామకోటి శాలివాహన, సంతోష్ కుమార్ వంజరి పాల్గొన్నారు.

## దావత్ ఏ ఇఫ్తార్‌ను ఘనంగా నిర్వహించండి

అక్షర విజేత, హైదరాబాద్

దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి నేడు సమీక్షించారు.ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదు అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని కోరారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ తమ ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై వాడీవేడి చర్చ

దీంతో విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను దశల వారీగా తీరుస్తున్నామని స్పష్టం చేశారు. కాలేజీల యాజమాన్యం పిల్లల సర్టిఫికెట్స్ ఇవ్వడం ఆపొద్దని కోరారు. యాజమాన్యాలకు భరోసా కల్పిస్తామని, ఇప్పటికే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క యాజమాన్యాలతో మాట్లాడారని చెప్పారు. ప్రస్తుతం పంట రుణమాఫీ పథకం లాంటి వాటికి నిధులు విడుదల చేయడంతో మిగతా శాఖలపై కొద్దిగా భారం పడుతోందని చెప్పారు. దాదాపు రూ.1,200 కోట్లకు టోకెన్స్ కూడా రైజ్ చేసినట్లు తెలిపారు. బిల్స్ అనేవి కంటిన్యూ ప్రాసెస్ అని, దశల వారీగా బకాయిలు చెల్లిస్తామని స్పష్టం చేశారు.

**అప్పటి కాంగ్రెస్ రూ.రెండు వేల కోట్లు బకాయిలు**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చిన సమయంలోనూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2వేల కోట్లు బకాయిలు పెట్టి పోయిందని కౌంటర్ ఇచ్చారు. వాటిని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాము చెల్లించామని గుర్తుచేశారు. పెద్ద నోట్ల రద్దు, కరోనా వంటి వాటి వల్ల ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొన్నామని చెప్పారు. అయినప్పటికీ ప్రతి సంవత్సరం రూ.2వేల కోట్లకు తగ్గకుండా తొమ్మిదిన్నర ఏళ్లలో రూ.20వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేసినట్లు వివరించారు.

**విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు : కూనంనేని**

సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వారికి సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీల చుట్టూ తిప్పుకుంటున్నారని తెలిపారు. బకాయిల వల్ల కొన్ని చిన్న కాలేజీలు నడపడం కష్టంగా ఉందని, పలు కాలేజీలు మూతబడ్డాయని చెప్పారు. వెంటనే బకాయిలు క్లియర్ చేయాలని కోరారు.

**బకాయిలు క్లియర్ చేయాలి : రాజేశ్వర్ రెడ్డి**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు అద్దె, కరెంట్ బిల్లులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. గ్రీన్ చానల్ ఏర్పాటు చేసి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు క్లియర్ చేయాలని కోరారు.

**ఈ ఏడాదే మొత్తం క్లియర్ చేయాలి: పాల్వాయి**

బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు మాట్లాడుతూ.. ఈ ఏడాదే మొత్తం బకాయిలు క్లియర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అరకొర నిధులు కేటాయించడం సరికాదని, బకాయిలు ఇంకా పేరుకుపోయే ప్రమాదం ఉందని సూచించారు.

**టీ ప్రైడ్ కింద 45 శాతం రాయితీ: మంత్రి శ్రీధర్‌బాబు**

ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రూ.10 లక్షల లోపు మూడో వంతు రాయితీ ఇస్తున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. పారిశ్రామిక వినియోగం కోసం భూ మార్పిడి చార్జీలు రూ.10 లక్షలకు పరిమితం చేశామన్నారు. యూనిట్‌కు రూ.1.50 చొప్పున నిర్ణీత విద్యుత్ రీయింబర్స్‌మెంట్ ఉంటుందన్నారు. రూ.కోటి పరిమితితో ఐఐడీఎఫ్ నుంచి మౌలిక సౌకర్యాల కల్పన ఉంటుందని స్పష్టం చేశారు.

## భర్త నాలుక కొరికేసిన భార్య..!

ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి గొడవ తీవ్రమైంది. దాంతో కోపం పట్టలేకపోయిన రవీనా సైన్ తన భర్త నాలుకలో కొంత భాగాన్ని కొరికేసింది. అనంతరం ఓ గదిలోకి వెళ్లి తలుపేసుకుని ఎడమచేతి మణికట్టును కోసుకునేందుకు ప్రయత్నించింది. గమనించిన బంధువులు తలుపులు పగులగొట్టి ఆమె నుంచి కత్తిని గుంజుకున్నారు. వెంటనే కన్హయలాల్ సైన్‌ను ఆస్పత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు తెగిపోయిన కన్హయలాల్ నాలుకను కలిపి కుట్టేశారు. కన్హయ సోదరుడి ఫిర్యాదు మేరకు ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. చట్ట ప్రకారం రవీనాపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. బాధితుడు మాట్లాడే పరిస్థితిలో లేకపోవడంతో అతడి నుంచి వాంగ్మూలం తీసుకోవడం సాధ్యం కాలేదని చెప్పారు. బాధితుడి వాంగ్మూలం అనంతరం నిందితురాలిని అరెస్టు చేయనున్నట్లు తెలిపారు.

## కేంద్రం బిగ్ బ్రదర్‌లా ఉండాలి.. బిగ్‌బాస్‌లా కాదు

అక్షర విజేత, హైదరాబాద్

కేంద్రం బిగ్ బ్రదర్?లా ఉండాలి కానీ.. బిగ్‌బాస్?లా వ్యవహరించకూడదని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్?తో ఎన్నో నష్టాలు ఉన్నాయని, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కేటీఆర్ అన్నారు. కేంద్రం వివక్షతో ఇప్పటికే సౌత్ స్టేట్స్ వెనుకబడ్డాయని, ఆర్థికంగా చితికిపోతున్నాయని కామెంట్ చేశారు. దేశ సమాఖ్య స్ఫూర్తిని కేంద్ర ప్రభుత్వం కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజాస్వామ్యంలో అంకెలు పాలసీలను శాసించే పరిస్థితి ఉండకూడదని తెలిపారు. బాగా రాణించే రాష్ట్రాలను కేంద్రం ప్రోత్సహించాలని అన్నారు. కానీ అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. అనేక రంగాల్లో దక్షిణాది రాష్ట్రాలు మెరుగైన స్థితిలో ఉన్నాయని, కానీ తమ రాజీకీయ శక్తిని తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ విషయంలో మౌనంగా ఉంటే చరిత్ర మనల్ని ఎన్నటికీ క్షమించబోదని అన్నారు. కేంద్ర వాటాల్లో దక్షిణాది రాష్ట్రాలకు దక్కుతోంది తక్కువేనని కామెంట్ చేశారు. జనాభా ప్రాతిపదకన లోక్‌సభ సీట్లు పెరిగితే.. సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగే ప్రమాదం ఉందని అన్నారు. దాంతో ప్రాంతీయ అసమానతలు కూడా తలెత్తవచ్చని తెలిపారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్‌కు ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. డీలిమిటేషన్ పై చర్చించేందుకు తమిళనాడులో అధికార డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం కొనసాగుతోంది. చెన్నై లోని హోటల్ ఐటీసీ చోళలో సీఎం ఎంకే స్టాలిన్ అధ్యక్షతన జరుగుతోన్న ఈ భేటీలో రాష్ట్రం నుంచి బీఆర్ఎస్ తరఫున బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు.

## రోడ్డు అంటే ఇలా ఉండాలని చూపిస్తాం

**మట్టి.. బీటీ లేకుండా కొత్త రోడ్లు నిర్మాణం**

మట్టి, బీటీ, లేకుండా కొత్త రోడ్ల నిర్మాణం ఉంటుందని, వచ్చే డిసెంబర్ నాటికి రోడ్లు అంటే ఇలా ఉండాలని ప్రజలకు అర్థం అయ్యేలా నిర్మిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు వేస్తే 50శాతం తెలంగా ణ కవర్ అవుతుంది. తాము పనిచేస్తామని, బీఆర్ఎస్ నేతల్లాగా మాట్లాడలేమని అన్నారు. పీవీ నరసింహారావు ఫ్లై ఓవర్, ఔటర్ రింగ్ రోడ్డు వేసింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఉద్యోగాలు ఇచ్చాం అంటే తాము రెడీ చేశామంటున్నారు. మరి అంతా రెడీ చేసి సర్టిఫికెట్ లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.

**బంగారు తెలంగాణ అంటూ నాశనం చేశారు**

బంగారు తెలంగాణ అని అంతా నాశనం చేశారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. పీపీపీ మోడల్ లో రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు లేవు, హ్యామ్ అనేది ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మాణం చేసి 100 శాతం నిధులు ప్రభుత్వమే చెల్లించే మోడల్ అని వివరించారు. 2008 లోరాజీవ్ రహదారి (శామీర్ పేట్-రామగుండం), మరియు నార్కట్ పల్లి-అద్దంకి, మేదరమెట్ల రోడ్డును పీపీపీ మోడల్ లో నిర్మించామన్నారు. ప్రస్తుతం హ్యామ్ రోడ్ల నిర్మాణంపై ఆలోచన చేస్తున్నామన్నారు. హ్యామ్ మోడల్ ను 2016 ఎన్‌హెచ్ఏఐ ప్రారంభించిందన్నారు. దీన్ని ఎనిమిది రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 2 ఫేజులు పూర్తయి, 3వ ఫేజ్ నడుస్తుందన్నారు. కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఒడిశా, ఉత్తర్ ప్రదేశ్, కేరళ కూడా హ్యామ్ ను అమలు చేస్తుందని తెలిపారు.

**గత ప్రభుత్వ లోన్ కూడా తామే కడుతున్నాం**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జీహెచ్ఎంసీలో రోడ్లు నిర్మించేందుకు సేమ్ హెచ్ఏఎం మోడల్ లాంటి సీఆర్ఎంపీ (కాంప్రహెన్సివ్ రోడ్ మేనేజ్ మెంట్ ప్రోగ్రం) లో రోడ్లను నిర్మించారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం రూ. 8,112 కోట్లతో 10 ఏండ్లలో 6668 కిలోమీటర్ల రోడ్లను మాత్రమే రిపేర్లు చేపట్టగలిగిందన్నారు. దీని కోసం 3945 కోట్లు (స్టేట్ బడ్జెట్ లో) ం 4167 కోట్ల రూపాయలు ఆర్‌డీసీ ద్వారా లోన్ తీసుకొని రోడ్లను నిర్మించారు. ఆ లోన్ కూడా తమ ప్రభుత్వమే కడుతుందని చెప్పారు. తాము రూపాయి లోన్ తీసుకోకుండా రోడ్లను నిర్మిస్తున్నామని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే నాలుగు వేల కోట్ల రూపాయల మంజూరీ లు ఇవ్వడం జరిగింది.

**మీరు పదేళ్లలో నిర్మించిన రోడ్లను ఏడాదిలోనే చేస్తున్నాం**

%మీరు అంటే బీఆర్ఎస్ పదేండ్లలో నిర్మించిన రోడ్లను తాము ఏడాది కాలంలోనే చేస్తున్నామని, సీఆర్ఐఎఫ్ (సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) తీసుకురావడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. తాము వచ్చిన తర్వాత రూ.850 కోట్ల ను సీఆర్ఐఎఫ్ కింద తీసుకొచ్చానట్లు చెప్పారు. దీంతో, దీంతో 435 కిలోమీటర్ల రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. మీకు బిల్డింగ్ ల మీద ఉన్న శ్రద్ధ రోడ్ల మీద లేక ప్రస్తుతం ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మీరు ఎమ్మెల్యేలకు, బిల్డింగులు కట్టడం తప్ప మీరు ప్రజలకు అవసరమైన రోడ్లను మత్రమే నిర్మించలేదన్నారు. మామా అల్లుడు, కొడుక్కి దేవుడు ఇచ్చిన వరం అటాక్ చేయడమని ఎద్దేవా చేశారు.

**రోడ్లు ఉంటేనే ప్రజల ప్రాణాలకు సేఫ్**

రోడ్లు మంచిగా ఉంటేనే ప్రజల ప్రాణాలు సేఫ్, కానీ అలాంటి రోడ్ల నిర్మాణాలను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని కోమటిరెడ్డి మండిపడ్డారు. రోడ్ల నిర్మాణాలను పూర్తిగా గాలికొదిలేశారన్నారు. 2017 లో ఉప్పల్ ఎలివేటర్ కారిడార్ కు గెజిట్ వచ్చిన గత ప్రభుత్వం నిర్మించలేదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు కొరకు డిప్యూటీ సీఎం 1525 కోట్లు నిధులు ఇచ్చారని చెప్పారు. 18 నెలల్లో ఉప్పల్ ఎలివేటర్ కారిడార్ పూర్తి చేస్తున్నామన్నారు. ప్రశాంత్ రెడ్డి నల్గొండ కు 200 కోట్ల రూపాయల రోడ్లు ఇచ్చినట్లు చెబుతున్నరాని, రూ. 200 కోట్ల రోడ్లు నల్గొండ లో నిర్మాణం చేస్తే ప్రశాంత్ రెడ్డి కి సన్మానం చేస్తా%%కొబ్బరి కాయ కొడ్తా అని అన్నారు. ఆనాడు, ప్రశ్నించినందుకు.. హౌజ్ లకెళ్లి తనను, సంపత్ ని డిస్ క్వాలిఫై చేశారని గుర్తు చేశారు.

**దండం పెడతా.. అబద్దాలు ఆడొద్దు**

దండం పెడ్తా .. అబద్దాలు ఆడొద్దని, ఒకవేళ లెక్కలు ఉంటే చెప్పాలని కోమటిరెడ్డి అన్నారు. హ్యామ్ లో యేడాదికి రెండు లేదా మూడు ఫేజ్ లో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ.. పనులు పూర్తి చేస్తున్నామని చెప్పారు. స్టేట్ లో వరెస్టు రోడ్స్ అంటే అది గత ప్రభుత్వ హాయంలోనే ఉన్న రోడ్లు అని విమర్శించారు. యాదగిరి గుట్ట కట్టినా అంటారు.. రూ. 340 కోట్లు బకాయిలు ఉన్నాయని, రోజు వచ్చి బకాయి ఫైసల్ తనను అడుగుతున్నారన్నారు. 15 నెలల్లో 15 బ్రిడ్జిలు, 2వేల కిలోమీటర్ల రోడ్లు పూర్తి చేశామని చెప్పారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం ఫోర్ క్లోజ్ చేస్తే పనులు ఆలస్యం అయితయని గడ్కరీ ని రిక్వెస్ట్ చేశా.. అనేక కష్టాలు పడ్డా.. ఇవ్వాల పనులు ప్రారంభం కాబోతున్నాయని చెప్పారు. తాను ఒక పార్లమెంట్ సభ్యుడి గా తనకున్న పరిచయం తో పనులు చేయించానని చెప్పారు. ప్రశాంత్ రెడ్డి పనులు సెక్రెటరియేట్ కట్టాలి, ప్రగతి భవన్, ఫామ్ హౌజ్ లో చండీ యాగాలు ,యోగాలు యజ్ఞనాలు చెయ్యాల్నయే..

# "మోదీజీకి ఇతర ఏ ప్రధానమంత్రులకు లేని ఈ"విగ్రహారాధన"వ్యామోహం ఎందుకు?



నరేంద్ర మోదీ 2014 నుంచి భారత ప్రధానమంత్రిగా ఉన్న కాలం స్వీయ-ప్రచార రంగస్థలంగా మారింది, ఇది నాయకత్వం మరియు దైవత్వం మధ్య గీతను అస్పష్టం చేస్తోంది. అభివృద్ధి, "అచ్ఛే దిన్" అనే వాగ్దానంతో మొదలైన ఈ ప్రయాణం క్రమంగా వ్యక్తిత్వ పూజగా రూపాంతరం చెందింది. ఆయన రూపం భారత జీవనంలో ప్రతి మూలనూ ఆక్రమించిందిహోర్డింగ్‌లు, రైల్వే స్టేషన్లు, వ్యాక్సిన్ సర్టిఫికెట్లు, సంక్షేమ పథకాల పత్రాలు, సోషల్ మీడియా వేదికలుఎక్కడ చూసినా మోదీ ముఖం. ఈ సర్వవ్యాప్తి సహజంగా ఏర్పడినది కాదుబీ ఇది అదానీ వంటి కార్పొరేట్ దిగ్గజాలు, బీజేపీ ఐటీ సెల్‌లు, విధేయ మీడియా వ్యవస్థల ద్వారా రూపొందిన ఒక ఉద్దేశపూర్వక వ్యూహం. ఈ వ్యాసం భారతదేశంలోనూ, విదేశాల్లోనూ వచ్చిన విమర్శలను పరిశీలిస్తుంది, ఇది మోదీ ఫోటో-ప్రదర్శన సంస్కృతి, దైవిక వ్యక్తిగా అతిశయోక్తి చిత్రణ, మరియు అతని మానసిక స్థితిని భారత ప్రజాస్వామ్యానికి ముప్పుగా చూపిస్తుంది.మోదీ అధికారంలోకి ఆర్థిక సంస్కరణలు, గుజరాత్ మోడల్, బలమైన జాతీయవాద హామీతో వచ్చారు. కానీ, కాలక్రమంలో ఇది స్వీయ-మహిమ వైపు మళ్లింది. విమర్శకులు ఆయన నాయకత్వ శైలిని నార్సిసిజంతో నిండినదిగా భావిస్తారు. 2015లో ఆయన పేరుతో బంగారు అక్షరాలతో కూడిన సూట్ ధరించడం, లేదా యోగా దినోత్సవం, గంగా ఆరతి వంటి కార్యక్రమాల్లో మెస్సయ్యలా కనిపించే ఫోటో సెషన్లు దీనికి ఉదాహరణలు. విదేశీ పత్రికలు, ఉదాహరణకు ది గార్డియన్, 2023లో బీబీసీ కార్యాలయాలపై దాడులు, యామ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి ఎన్జీఓలను దేశం నుంచి తొలగించడం వంటి సంఘటనలను అసహనం మరియు అధికారవాద ధోరణికి రుజువుగా చూపాయి. భారత్‌లో, అరుణ్ షోరీ వంటి అనుభవజ్ఞులైన జర్నలిస్టులు ఆయన్ని "నటుడు" అని వ్యంగ్యంగా పిలిచారు, ఆయన పాలనలో ఇమేజ్‌ను సారానికి మించి పెంచారని విమర్శించారు. అయినప్పటికీ, సమర్థకులు దీన్ని జనసామాన్యంతో నేరుగా సంబంధం ఏర్పరచుకునే కరిష్మాగా చూస్తారు. కానీ ప్రశ్న ఉత్పన్నమవుతుంది: ఈ వ్యక్తిగత ప్రదర్శన ఏ ధరకు వస్తోంది?మోదీ దైవత్వం 2024 ఎన్నికల్లో గరిష్ఠ స్థాయికి చేరుకుంది. ఒక ఇంటర్వ్యూలో ఆయన జీవశాస్త్రీయంగా జన్మించలేదని, దేవుడు తనను పంపినట్లు చెప్పారుఇది హిందూ ఓటర్లను ఆకర్షించే ఒక రాజకీయ ఉపాయంగా విమర్శకులు భావించారు. ఇటీవల ఒక హిందీ పుస్తకం ఆయన్ని చత్రపతి శివాజీ మహారాజ్‌తో సమానం చేసింది, ఇది మహారాష్ట్రలో తీవ్ర వివాదానికి దారితీసింది. శివాజీ, ఒక స్వాతంత్ర్య సమర యోధుడు, అతని వారసత్వాన్ని రాజకీయ లాభం కోసం వాడుకోవడం ప్రజల ఆగ్రహాన్ని రేకెత్తించింది. బీజేపీ దీన్ని రచయిత వ్యక్తిగత అభిప్రాయమని చెప్పి విమర్శల నుంచి తప్పించుకుంది, కానీ చరిత్రను వక్రీకరించే ఈ ప్రయత్నం స్పష్టంగా కనిపించింది. ఇదే సమయంలో, ప్రతి కేంద్ర పథకంపై ఆయన ఫోటో2021లో కోవిడ్-19 వ్యాక్సిన్ సర్టిఫికెట్లపై కూడా ప్రజల ఆగ్రహాన్ని రేకెత్తించింది. భారత చరిత్రలో ఏ ప్రధానమంత్రినెహ్రూ, ఇందిరా గాంధీలు కూడాఇంతగా తమ చిత్రాలను ప్రదర్శించలేదు. ది వైర్ వంటి భారతీయ మీడియా సంస్థలు దీన్ని అసురక్షత సంకేతంగా చూస్తున్నాయి, విధాన వైఫల్యాలను దాచడానికి ఈ ఫోటో సంస్కృతిని ఉపయోగిస్తున్నారని ఆరోపిస్తున్నాయి. ది న్యూయార్క్ టైమ్స్ దీన్ని అధికార కేంద్రీకరణ వ్యూహంగా చిత్రీకరించింది, న్యాయవ్యవస్థ, పత్రికా స్వేచ్ఛను అణచివేస్తూ ఒక అపరాజిత వ్యక్తిత్వాన్ని ప్రొజెక్ట్ చేయడం దీని లక్ష్యమని పేర్కొంది.ఈ పరిణామాలు మోదీ మానసిక స్థాయి గురించి ఏమి చెబుతాయి? మనస్తత్వవేత్తలు దూరం నుంచి నిర్ధారణ చేయడానికి విముఖత చూపవచ్చు, కానీ ఆయన చర్యలు ఒక విషయాన్ని సూచిస్తాయిఅతను తన వారసత్వంపై మోహంతో, సర్వవ్యాప్తి ద్వారా అమరత్వం సాధించాలనే తపనతో ఉన్నాడు. ఆయన ప్రసంగాలు అర్ధసత్యాలు, గొప్ప వాగ్దానాలతో నిండి ఉంటాయిపేదరికం తొలగిందని చెప్పడం, కానీ లక్షలాది మంది ఇంకా దారిద్ర్యంలో ఉన్నారుబీ భారత్ గ్లోబల్ శక్తిగా ఎదిగిందని చెప్పడం, కానీ మైనారిటీలపై హింస పెరుగుతోంది. హ్యూమన్ రైట్స్ వాచ్ 2024 ఎన్నికల ప్రచారంలో ఆయన 110 ఇస్లామోఫోబిక్ వ్యాఖ్యలను గుర్తించింది, ఇది భయాన్ని రేకెత్తించి అధికారాన్ని స్థిరపరచే వ్యూహంగా విమర్శకులు భావిస్తున్నారు. ఇది ఒక రాజనీతిజ్ఞుడి ప్రవర్తన కాదు, ఒక ప్రదర్శకుడిదిజవాబుదారీతనం కంటే ఆరాధనపై ఆధారపడేవాడు. అదానీ మీడియా సామ్రాజ్యం, ఎన్డీటీవీని 2022లో స్వాధీనం చేసుకున్న తర్వాత, ఈ ప్రచారాన్ని మరింత తీవ్రతరం చేసింది, విమర్శలను అణచివేస్తూ గొప్పగా చిత్రీకరించే కథనాలను వెల్లువిరిపించింది.మోదీపై భారత ప్రజల అంధ విశ్వాసం, ఈ విమర్శలు ఉన్నప్పటికీ, ఆయన ప్రచార యంత్రాంగం యొక్క సమర్థతను చూపిస్తుంది. సంక్షేమ పథకాలు, లోపాలతో కూడినవైనా, రాష్ట్రం నుంచి కాక, ఆయన వ్యక్తిగత బహుమతులుగా మార్కెట్ చేయబడతాయి. కానీ, ఈ ఆరాధన సంస్కృతి భారత భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తోంది. ప్రజాస్వామ్యం పరిశీలనపై వృద్ధి చెందుతుంది, ఆరాధనపై కాదుబీ సమిష్టి పురోగతిపై, వ్యక్తిగత మహిమపై కాదు. మోదీ మానసిక సామర్థ్యంతెలివైనది, కానీ మాయాజనకమైనదిఎన్నికలను గెలిచి ఉండవచ్చు, కానీ ఇది ఒక వక్రీకృత గుర్తింపుతో దేశాన్ని వదిలివేస్తోంది. ది హిందూ సూచించినట్లు, ఈ మాయ తొలగినప్పుడు ఆయన కుర్చీ కదలవచ్చు, కానీ అప్పటి వరకు, ఈ ఫోటో ప్రదర్శన కొనసాగుతుందిసారం కంటే తమాషాను కోరుకునే దేశంలో ఇది ఒక 'దైవిక మాయ.'



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్.
9849328496

## చిగురుమామిడిలో బిఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్టు



**అక్షర విజేత: చిగురుమామిడి:**

బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ కి బయలుదేరి వెళ్తున్న చిగురుమామిడి మండల బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి , పడాల ఆదిత్య ను ముందస్తు అరెస్టు చేసి చిగురుమామిడి పోలీసు స్టేషన్లో నిర్బంధించారు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు నాలుగైదు సార్లు బిఆర్ఎస్వీ నాయకులను అరెస్టు చేయడం జరిగిందన్నారు.బిఆర్ఎస్వీ నాయకులకు భయపడుతున్న రేవంతరెడ్డి ప్రభుత్వం,విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తూదని అసెంబ్లీ సమావేశాలలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయింపు చేస్తా అని మాటయిచ్చి కేవలం 7.53 శాతం నిధులు కేటాయించదిన్నారు. ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలలో జాప్యం చేస్తూ ప్రశ్నిస్తున్న విద్యార్థులపై అక్రమ కేసులు నమోదు చేస్తూ విద్యార్థులు సమస్యలు పట్టించుకకోవడం లేదన్నారు.సంవత్సరానికి 1లక్ష ఉద్యోగాలు ఇస్త అని చెప్పి గత ప్రభుత్వం నిర్వహించిన పరీక్షల ఫలితాలు విడుదల చేసి కేవలం నియామక పత్రాలు అందజేసి కాంగ్రెస్ పార్టీ, పేరుకేమో ప్రజాపాలన పాటిస్తున్నదన్నారు.ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు ధర్నాలు రాస్తారోకోలు చేయకుండా జారి చేసిన సర్క్యులర్ వెంటనే రద్దు చేసి విద్యార్థి సమస్యలు రాష్ట్రంలో అన్ని విశ్వ విద్యాలయాల తక్షణమే పరిష్కరించాలన్నారు.

## శివారెడ్డి పెట్‌లో రంజాన్ కానుకల పంపిణీ

**పేద ప్రజలకు రంజాన్ కానుకలు పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నా శివారెడ్డి పెట్ వాసి, ప్రముఖ వ్యాపారవేత్త సయ్యద్ ఇక్బాల్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

రంజాన్ పండుగ సందర్భంగా ఏ ముస్లిం కుటుంబం ఆకలితో ఉండకూడదనే ఉద్దేశ్యంతో రంజాన్ కానుకలు పంపిణీ చేయడం జరుగుతుందని శివారెడ్డి పేట వాసి, ప్రముఖ వ్యాపారవేత్త సయ్యద్ ఇక్బాల్ అన్నారు. శనివారం రంజాన్ పండుగ సందర్భంగా వికారాబాద్ మున్సిపల్ పరిధి శివారెడ్డి పేటలోని సయ్యద్ ఇక్బాల్ నివాసంలో పేద ప్రజలకు రంజాన్ కిట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మనం సంపాదించిన దాంట్లో పేద వారికి కొంత సహాయం చేయాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా పేద వారికి రంజాన్ కిట్లు 1000 పంపిణీ చేశామని చెప్పారు.రంజాన్ కిట్లలో 10 రకాల ఆహార సామగ్రి ఉంటుందని,దాదాపు ఒక్కో కిట్ కు 1600 రూపాయల వరకు ఉంటుందన్నారు.ప్రతి ఒక్కరు వారికి తోచిన విధంగా పేదవారికి సహాయం చేయడం వల్ల ఎవ్వరు కూడా పండుగ వేళ ఆకలితో ఉండరని అన్నారు.ఈ కిట్లు తీసుకునేందుకు వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డుల ముస్లింలు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇక్బాల్ కుటుంబ సభ్యులు, శివారెడ్డి పెట్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## యాదవ సంఘం హక్కుల పోరాట సమితి గ్రామ కమిటీల ఎన్నిక

**అక్షరవిజేత,తరిగొప్పుల :**



యాదవ సంఘం హక్కుల పోరాట సమితి గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు .శనివారం మండల కేంద్రంలో యాదవ సంఘం హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు సుంకరి రవీందర్ యాదవ్ సమక్షంలో వివిధ గ్రామాల అధ్యక్ష , ఉపాధ్యక్షులని ఎన్నుకున్నారు.ఈ కమిటీల ఎన్నికకు ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు తాటికొండ వెంకటేష్ యాదవ్ పాల్గొని తరిగొప్పుల గ్రామ శాఖ అధ్యక్షుడి గా జల్తారు మహేందర్ , ఉపాధ్యక్షుడి గా పోతర బోయిన ఎలేందర్ యాదవ్ , మండల జనరల్ సెక్రెటరిగా మోడీకే కుమార్ ని , అదేవిధంగా కాయితపల్లి గ్రామ అధ్యక్షుడిగా కాగిత శ్రావణ్ యాదవ్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ యాదవ సంఘం హక్కుల పోరాటల కోసం కృషి చేస్తామన్నారు.తమ పై నమ్మకం తో బాధ్యతలు అప్పగించిన జిల్లా కమిటీ, మండల కమిటీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు చెవుల పరశురాములు యాదవ్, నర్మేట మండల అధ్యక్షులు చెవుల రాజు యాదవ్, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు శిక్షణ నిచ్చి ఆర్థికంగా ఎదిగేందుకు ఉపాధి కల్పించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

జిల్లా లో నిరుద్యోగ యువతకు ఆశక్తి ఉన్న రంగాల్లో శిక్షణ నిచ్చి ఆర్థికంగా ఎదిగేందుకు ఉపాది కల్పించేలా అధికారులు కార్యాచరణ అమలు చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ అన్నారు

శనివారము తన చాంబర్ లో జిల్లా స్తా యీ స్కిల్ కమిటి సమావేశము నిర్వహించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో కలెక్టర్ చైర్మెన్ గ 16 మంది సబ్యులతో జిల్లా స్థాయీ కమిటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాది లభించేందుకు అవసరమైన నైపుణ్యత, శిక్షణ అందించేందుకు జిల్లా స్థాయీ కమిటి పని చేస్తుందని, జిల్లా లో జనాభా తయారి, సర్వీసు, సెక్టార్ లలో ఉపాధి పోదుతున్నారని తెలిపారు. చిన్న పరిశ్రమ ల స్తాపన, స్టార్టప్ కల్చర్, స్టాండప్ ఇండియా , స్టార్ట్ అప్ ఇండియా వంటి వాటిపై అవగాహనా కార్యక్రమాలను జిల్లా స్థాయీ స్కిల్ కమిటి ద్వార చేపట్టాలని తెలిపారు. ఉపాధి అవకాశాలు కల్పించేలా యువతను తాయారు చేయాలనీ అన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగం, ఆర్మీ, బ్యాంకు రిక్రుట్మెంట్ కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు యువతకు తెలియ జేస్తూ వారు ఉపాధి అవకాశాలు పొందేలా అవసరమైన శిక్షణ అందించేందుకు కార్యాచరణ అమలు చేయాలనీ తెలిపారు. పెద్ద కంపనిల యొక్క ప్రస్తుత డిమాండ్ ప్రకారం యువతకు నైపున్యత ఉండేలా చూడాలని తెలిపారు. ప్రదాన మంత్రి సూర్య రష్మి యోజన పథకం స్వ శక్తి మహిళా సంఘాలు, మేఫ్మా సంఘాలు ఏర్పాటు చేసుకునేల చర్యలు చేపట్టాలని వీరికి అవసరమైన శిక్షణ నిర్వహించాలని అన్నారు.

సమావేశంలో జిల్లా ఉపాది కల్పనా అధికారి షేక్ అబ్దుల్ సుభాన్, ఎస్సి అభివృద్ధి అధికారి మల్లేశం, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి,ఎస్టి వెల్ఫేర్ అధికారి కమాలాకర్ రెడ్డి , స్పోర్ట్స్ అధికారి హనుమంత రావు , సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



# మనీమాయలో మసకభారుతున్న మానవ సంబంధాలు'

**మనుషుల మధ్య నమ్మకం, ప్రేమ, గౌరవం వంటి విలువలు ఎప్పటినుంచో బలమైన సంబంధాలను నిర్మించాయి. కానీ, కాలానుగుణంగా డబ్బు ఈ సంబంధాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతోంది. ఒకప్పుడు మనుషుల మధ్య అనుబంధాలు మానవీయతపై ఆధారపడితే, ఇప్పుడు వాటిని డబ్బు, హోదా, లాభనష్టం నిర్ణయిస్తున్నాయి. డబ్బు కారణంగా సంబంధాలు బలహీనపడటమే కాకుండా, కొన్ని విరిగిపోతున్నాయి.**

- **మానవత్వాన్ని చంపుతున్న మనీతత్వం**
- **అన్నీబంధాలు ఆర్థిక సంబంధాలే అనే నినాదాన్ని నిజం చేస్తున్న నేటి సమాజం**
- **మనీని బట్టి మారుతన్న మానవ విలువలు, బంధాలులి**
- **'బంధాల విచ్ఛిన్నానికి ప్రధాన కారణమవుతున్న డబ్బు**
- **లాభ నష్టాల వ్యాపారంలా మారుతున్న బంధాలు'**
- **బంధానికి లెక్కగడుతున్న నేటి సమాజం**



ఆస్తి కోసం కన్నవారిని కడతేర్చిన కొడుకులు

మనీ కోసం మట్టుపెట్టుకున్న అన్నదమ్ముళ్ళు

డబ్బు కోసం స్నేహితుని మోసం చేసిన మరో స్నేహితుడు

డబ్బు కోసం భర్తను చంపిన భార్య

ఆస్తి కోసం తాతను చంపిన మనువడు

అని ఈ రోజుల్లో ఎక్కడో ఒక చోట ఇలాంటివి చాలా చూస్తున్నాం, వింటున్నాం.

మనిషి మనిషిగా జీవించడం మాని మనీ ఊబిలో విచక్షణ మరిచి ప్రవర్తిస్తున్నాడు.

లి)డబ్బు వల్ల కుటుంబ సంబంధాల్లో మార్పులు

**తల్లిదండ్రులు -పిల్లల అనుబంధం**

పూర్వం పిల్లలు తల్లిదండ్రుల సంరక్షణలో పెరిగేవారు, వారి గౌరవాన్ని, ప్రేమను అర్థం చేసుకునేవారు.

అయితే, ఆధునిక జీవనశైలి, ఉద్యోగాల ఒత్తిడి వల్ల పిల్లలు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్నారు.

వారసత్వ ఆస్తుల విషయంలో తల్లిదండ్రుల్ని మాత్రమే కాకుండా, అన్నదమ్ముల మధ్య కూడా విభేదాలు ఎక్కువైపోతున్నాయి.

రక్త సంబంధీకులు కూడా ఆస్తులు కోసం, డబ్బు కోసం ఎంతకు అయినా తెగించే పరిస్థితి నేటి సమాజంలో పరిపాటిగా మారింది

లి)అన్నదమ్ముల మధ్య బంధం

డబ్బు వచ్చిన తర్వాత కొన్ని కుటుంబాల్లో అన్నదమ్ముల మధ్య అసూయ, ఆదిపత్యం, పెరిగి, ఆస్తి కోసం గొడవలు ఎక్కువవుతున్నాయి.

ఆస్తి వివాదాల కారణంగా కోర్టు కేసులు, విబేధాలు, కలహాలు పెరిగిపోతున్నాయి.

లి) భార్యాభర్తల సంబంధం

ప్రేమ కంటే డబ్బు, హోదా , సంపదకు ప్రాముఖ్యం పెరిగిపోతోంది.

**నమ్మకాన్ని కోల్పోతున్న స్నేహం**

డబ్బు తీసుకుని తిరిగి ఇవ్వకపోవడం, వ్యాపార సంబంధాల్లో నమ్మకద్రోహం చేయడం వల్ల స్నేహబంధాకు తీరని గాయాలను చేస్తున్నాయి

ఒకరు అధిక సంపాదన చేసే స్థాయికి ఎదిగితే, మిగిలినవారు అసూయతో అప్రయత్నంగా దూరమవుతుండటం కనిపిస్తోంది.

లి)సమాజంలో డబ్బు ప్రభావం

**ధనిక -పేద మధ్య భేదాలు**

ధనికులు మరింత ధనికులుగా మారుతుండగా, సామాన్యులు ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నారు.

ధనవంతుల మాటకు ఎక్కువ విలువ, సామాన్యులకు తక్కువ గౌరవం కలుగుతోంది.

**అసమానతలు పెరుగుతున్నాయి**

సంపన్నులు డబ్బుతో అధికారాన్ని, సమాజంలో ఆధిపత్యాన్ని చూపుతున్నారు,

పేదవారు ఎన్ని కష్టాలు పడ్డా, సమాజంలో వారి స్థాయి మారడం కష్టంగా మారింది.

లి)డబ్బు ప్రభావం వల్ల నష్టాలు

ప్రేమ గౌరవం తగ్గిపోతాయి -డబ్బు ఉన్నంతవరకు మాత్రమే గౌరవం, ప్రేమ,ఆదరాభిమానాలు లభిస్తున్నాయి.

?బంధాలను దూరం చేసుకోవడం- డబ్బు కోసం తల్లిదండ్రులను, కుటుంబాన్ని, స్నేహితులను మరచిపోతున్నారు. కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయి.

నిజాయితీ తగ్గిపోవడం - మనుషుల మధ్య నమ్మక ద్రోహం, స్వార్థం పెరుగుతోంది.

అవినీతి పెరుగుతోంది - డబ్బు కోసం అడ్డ దారులు, చెడు మార్గాలు మార్గాలు ఎక్కువవుతున్నాయి.

డబ్బు కన్నా సంబంధాలకు విలువ ఇవ్వాలి

మనీ మనిషి జీవితంలో అవసరమే కానీ అది మనుషుల విద్వేషాన్ని పెంచే విధంగా వుండకూడదు

డబ్బు ,మానవ సంబంధాల కన్నా గొప్పది కాదని గుర్తించాలి.

కుటుంబ వ్యవస్థను బలపరచాలి,

**డబ్బు లేకుంటే భార్యాభర్తల మధ్య విబేధాలు తలెత్తుతాయి.**

కేవలం డబ్బు కోసం పెళ్లిళ్ల జరుగుతున్న సందర్భాలు చాలా పెరిగిపోతున్నాయి. డబ్బుతోనే గౌరవం, మర్యాద అనే స్థితికి బంధాలు చేరాయి..

లి)స్నేహ బంధాలపై డబ్బు ప్రభావం

స్వార్థపూరిత స్నేహం

ఇప్పుడు చాలా మంది స్వార్థ ప్రయోజనాల కోసం మాత్రమే స్నేహం కొనసాగిస్తున్నారు. లాభం ఉండే వరకు మాత్రమే స్నేహం కొనసాగించడం ఓ ట్రెండ్‌గా మారింది. అవసరాల కోసం మాత్రమే స్నేహాన్ని నటించడం నేడు సమాజంలో అలవాటుగా మారింది



సంస్కారం తో కూడిన విద్యను, విలువలతో కూడిన విద్యను అందించాలి,బాధ్యతాతో కూడిన బంధాలను ఏర్పరచాలి..

ప్రపంచంలో అన్నిటికన్నా గొప్పవి నమ్మకం, ప్రేమను వాటిని డబ్బుతో కొనే ప్రయత్నం చేయకూడదు.

కుటుంబాన్ని, స్నేహితులను కేవలం లాభనష్టాల కోణంలో కాకుండా మానవీయతతో చూడాలి.

ధనం ఎంత సంపాదించినా, చివరికి మానవ సంబంధాలే మన జీవితాన్ని అర్థవంతంగా మారుస్తాయని అర్థం చేసుకోవాలి.

"డబ్బు మనిషిని కొనుగోలు చేయగలదేమో, కానీ ప్రేమను, నమ్మకాన్ని కొనలేదు అనే నిజాన్ని నమ్మాలి

డబ్బు కోసం బంధాలను వదులుకుంటే, చివరికి మనం ఒంటరిగా మిగిలిపోతాం. కాబట్టి, డబ్బును మన జీవితాన్ని మెరుగుపరిచే సాధనంగా మాత్రమే చూడాలి, కానీ మనుషులను , బంధాలను కోల్పోయే ఆయుధంగా వాడకూడదు .

మనిషిని మనిషిగా గౌరవించిన రోజే సమాజాభివృద్ధి సాధ్యపడుతుంది. మనీని గౌరవించాలి కానీ ప్రేమించకూడదు మనీ ఉన్నది అవసరాలు తీర్చడానికే కానీ మనుషుల మధ్య అసమానతలు పెంచడానికి కాదు మనిషి సృష్టించిన మనీ మనిషిని మనిషికి దూరం చేసే స్థితికి చేరడం మనిషి మనుగడకే ప్రమాదం జీవం లేని మనీ మనిషి జీవితాలను నిర్ణయించలేదనే వాస్తవాన్ని విస్మరించకు



**జి.అజయ్ కుమార్**
**కాలమిస్ట్**

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మాణమవుతుంది

## డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు!.



**అక్షరవిజేత మామడ:**

విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని, విద్యార్థి దశనుంచే లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పట్టుదలతో కృషి చేయాలని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. మామడ మండలం దిమ్మదుర్తి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎన్ ఆర్ డిజిటల్ క్యాంపెయిన్ సంస్థ సభ్యులు విజయ్ కుమార్ రెడ్డి కాలగిరి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచితం గా బ్యాగులు పంపిణీ చేశారు. విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తరగతిగదుల్లోనే నిర్మాణమవుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అదేవిధంగా

గ్రామంలో రత్నాల పోచమ్మ ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి శనివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. పది లక్షల ఎస్డీఎఫ్ నిధులతో ఆలయ ప్రహరీగోడ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అంతకుముందు ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు మండల పార్టీ అధ్యక్షులు భుజంగ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఏనుగు లింగారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ పడాల శ్రీనివాస్, కొరిటికల్ మాజీ సర్పంచ్ నల్ల లింగారెడ్డి ,కొక్కుల రాజు మాజీ సర్పంచులు సుంకరి రత్నయ్య,రమణ తదితరులు పాల్గొన్నారు



# మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరి సహకారం అవసరం

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.శనివారం కలెక్టరేటలోని సమావేశం మందిరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,మహనీయుల జయంతి ఉత్సవాలను విజవంతంగా నిర్వహించేందుకు అందరి సహకారం అవసరమన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మహనీయుల జీవిత చరిత్రలను తెలుకునేందుకు వీలుగా ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తు తరాలకు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మ జ్యోతిభా పూలే జీవిత చరిత్రలు తెలుసుకునే విధంగా చిత్ర, నాటక ప్రదర్శన ద్వారా తెలిపే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఎస్సీడీడబ్ల్యూఓ మల్లేశం, డిఎండబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి, డిఐఓ శంకర్ నాయక్, దళిత సంఘాల నాయకులు రాజలింగం, కృష్ణయ్య, నర్సింలు, రామచంద్రయ్య, అశోక్ కుమార్, జగదీశ్వర్, మల్లేశం, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# గిడ్డంగులలో ధాన్యాన్ని నిల్వ చేసుకున్నట్లయితే రైతులు అధిక లాభాలను పొందవచ్చు

## యాదవ సంఘం హక్కుల పోరాట సమితి గ్రామ కమిటీల ఎన్నిక



**అక్షరవిజేత,తరిగొప్పుల :**

యాదవ సంఘం హక్కుల పోరాట సమితి గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు .శనివారం మండల కేంద్రంలో యాదవ సంఘం హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు సుంకరి రవీందర్ యాదవ్ సమక్షంలో వివిధ గ్రామాల అధ్యక్ష , ఉపాధ్యక్షులని ఎన్నుకున్నారు.ఈ కమిటీల ఎన్నికకు ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు తాటికొండ వెంకటేష్ యాదవ్ పాల్గొని తరిగొప్పుల గ్రామ శాఖ అధ్యక్షుడి గా జల్తారు మహేందర్ , ఉపాధ్యక్షుడి గా పోతర బోయిన ఎలేందర్ యాదవ్ , మండల జనరల్ సెక్రెటరిగా మోడీకే కుమార్ ని , అదేవిధంగా కాయితపల్లి గ్రామ అధ్యక్షుడిగా కాగిత శ్రావణ్ యాదవ్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ యాదవ సంఘం హక్కుల పోరాటల కోసం కృషి చేస్తామన్నారు.తమ పై నమ్మకం తో బాధ్యతలు అప్పగించిన జిల్లా కమిటీ, మండల కమిటీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు చెవుల పరశు రాములు యాదవ్, నర్మేట మండల అధ్యక్షులు చెవుల రాజు యాదవ్, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పని ప్రదేశాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**అక్షర విజేత, గణపురం:**

గణపురం మండలం ధర్మారావుపేట గ్రామం లో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న రోడ్ పనినిఅడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి , డి ఆర్ డి ఓ నరేష్, ఎంపీడీ ఓ ఎల్ భాస్కర్ పని ప్రదేశానికి చేరుకొని అక్కడ పనిచేస్తున్న కూలీలను వివరాలు అడిగి తెలుసుకుని అడిషనల్ కలెక్టర్ కూలీలకు విలువైన సూచనలు కొలతల ప్రకారం పని చేస్తే 300 రూపాయల వేతనం పొందవచ్చునని కూలీలకు వివరించడం జరిగింది. కూలీలు ఎండలో పనిచేయడం వలన వడాదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్స్ పంపిణీ చేసి మండలం లో పెద్ద ఎత్తున ఉపాధి పనులు జరగాలని వాటిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని చెప్పడం జరిగింది.ఇందులో ఏపీవో, ఈసీ రాజు,పంచాయతీ సెక్రటరీ షఫీ, బి ఎస్ టి రాజశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ సుజాత కూలీలు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు: కృష్ణ ఎస్సై ఎస్ ఎం నవీద్

**అక్షర విజేత కృష్ణ**

ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నడుస్తున్నందున చాలామంది యువత ఈజీగా డబ్బులు సంపాదించడం కోసం క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడటం జరుగుతుంది అని ఆలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని కృష్ణ మండలం పోలీస్ ఎస్సై ఎస్ ఎం నవీద్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని కావున యువత ఆలాంటి వాటికి దూరంగా ఉండాలని ఎస్ఐ నవీద్ కోరారు ఐపీల్ క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని అంతేకాక బెట్టింగ్ నిర్వహించే వారిపై కూడా పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్ఐ నవీద్ తెలిపారు. యువకులు క్రికెట్ బెట్టింగ్ ఆడే వారి సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు యువత క్రికెట్ బెట్టింగ్ మాయలో పడవద్దని జీవితాలు నాశనం చేసుకోవద్దని కోరారు. చాలామంది యువకులు సులువుగా డబ్బులు సంపాదించాలని బెట్టింగ్ పాల్పడి ఆర్థికంగా అప్పులపాలై ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పుకోలేక ఆత్మహత్యలు చేసుకునే అవకాశం ఉంటుంది కావున అలాంటి వాటికి యువత దూరంగా ఉండాలని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ పాల్పడం కూడా అత్యంత ప్రమాదకరం అని వినోదం కొరకు ఆడే ఆటను వినోదముగానే చూడాలనీ, అంతే కాని ఇలాంటి వాటిలో ఇరుక్కొని యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, అసాంఘిక పేకాట జూదాం కోడి పందెలు ఆటల కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నవీద్ హెచ్చరించారు.






**అక్షర విజేత గరిడేపల్లి**

కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి లో శనివారం నాడు (వేర్ హౌజ్ డెవలప్మెంట్ రెగ్యులేటరీ యాక్ట్) (నెగోషియబుల్ వేర్ హౌస్) పై రైతులు, వ్యాపారులు మరియు పప్పు మిల్ యజమానులకు ఒకరోజు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారని కేవీకే సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ (%ఱ/ఎ%) డి నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ (%చీఖూఎవీ%) నుండి జాయింట్ డైరెక్టర్ డా ఎం ఏ మరియాదాస్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ అంటే ఏమిటి, దాని ద్వారా రైతులు ఎలా లబ్ది పొందొచ్చు అనే విషయాలను తెలియచేశారు మరియు పొలంలో ఎలుకల యాజమాన్యం గురించి క్లుప్తంగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేవీకే సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ (%ఱ/ఎ%) డి నరేశ్ మాట్లాడుతూ రైతులు ధాన్యం నిల్వలో తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఆహార ధాన్యాలను కాపాడుకోవచ్చునని లేకుంటే 10 నుండి 30 శాతం దాన్యం చీడ పురుగులు, ఎలుకల వల్ల నష్టం వాటిల్లుతుందని అన్నారు. ధాన్యం నిల్వ పై ప్రతి ఒక్కరూ సరైన అవగాహన కలిగి వుండాలి అని, నిల్వ సమయంలో ఉపయోగించే హెర్మటిక్ బ్యాగ్ ల ఉపయోగాల గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డి ఆదర్శ్, కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ నేగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ తీసుకునే విధానాన్ని మరియు ఆ రిసిప్ట్ ద్వారా గోదాములో నిలువ చేసుకోవడమే కాకుండా నిలువచేసిన ధాన్యానికి లోన్ తీసుకునే అవకాశం రైతులకు ఉంటుందని తెలియజేశారు. ఈ రిసిప్ట్ ద్వారా ఆన్లైన్ (%జు-చీూవీ%) లో కూడా రైతులు తమ ధాన్యాన్ని అమ్మకం చేసుకోవచ్చు అనే విషయాలను రైతులకు తెలియచేశారు. అనంతరం రైతుల బృందంను నేరెడుచేర్ల లో గల స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గిడ్డంగులను సందర్శిప చేసి ధాన్యం నిల్వ యాజమాన్యం గురించి ప్రాక్టికల్గా అవగాహన కలిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డి నరేష్, డి ఆదర్శ్, ఏ కిరణ్, డా టి మాధురి మరియు వివిధ గ్రామాలకు చెందిన 50 రైతులు పాల్గొన్నారు.

**జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డా ఏ మరియాదాస్.**



## సేవా పతకాలు పొందడం పోలీస్ అధికారులకు గర్వకారణం

**జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

సేవా పతకాలు పొందడం పోలీస్ అధికారుల కృషి, నిబద్ధత, సేవా భావానికి ప్రతీకా అని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి 2024 సంవత్సరంలో సేవా పతకాలు పొందిన పోలీస్ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సేవా పతకాలు పొందడం పోలీస్ అధికారుల కృషి, నిబద్ధత, సేవాభావానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రశంసించారు. అధికారులు ప్రజలకు అందిస్తున్న సేవలు సామాజిక శాంతి, భద్రతకు ఎంతో సహాయపడతాయని, వారి సేవలు పోలీస్ విభాగానికి గర్వకారణమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.పతకాలు పొందిన అధికారులను ప్రోత్సహిస్తూ, వారి అనుభవాలను సహచర అధికారులతో పంచుకోవాలని, తద్వారా పోలీస్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ సేవ పతకాలు వచ్చిన డబ్ల్యూహెచ్ సి ఎం.నారాయణమ్మ (ఉత్కృష్ట్ సేవ పతాకం), ఏ ఆర్ హెచ్ సి పి.హన్మి రెడ్డి (సేవ పతాకం), ఏఆర్హెచ్సి ఎం.శ్రీశైలం (సేవ పతాకం), ఎస్ఐ అబ్దుల్ హాఫీజ్(ఉత్తమ సేవ పతాకం), ఏఎస్ఐ ఎం.రాజశేఖర్ (సేవ పతాకం), హెచ్ సి బి.మాణయ్య (అతి ఉత్కృష్ట్ సేవ పతాకం), పిసి హెచ్.శివ కుమార్ (ఉత్కృష్ట్ సేవ పతాకం) అధికారులకు మెమెంటోలు అందజేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు."ఇట్టి కార్యక్రమం లో ఏఆర్ డిఎస్పి వీరేశ్ ,అడ్మిన్ ఆర్ఐ డేవిడ్ విజయ్ ,ఆర్ఐ ఎంటి అంజాత్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు**

**ఆమోదించిన సీఎంకు, స్పీకర్ కు ధన్యవాదాలు**

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మంగలి శేఖర్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ధన్యవాదాలు అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మంగలి శేఖర్ అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మంగలి శేఖర్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ,వెనకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదముద్ర వేసిందని, ఈ చారిత్రక గట్టం ఈ నెల 17న తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందిందని ,తెలంగాణ లోనీ వెనుక బడిన తరగతుల షెడ్యూల్డ్ కులాల తెగలకు విద్యా సంస్థల్లో సీట్లు, రాష్ట్ర సర్వీస్ లో నియమకాలు గ్రామీణ పట్టణ స్థానిక సంస్థల రిజర్వేషన్లు 2025 బిల్లులో రెండింటిని ఆమోదించారని అన్నారు. మార్చి 17 బీసీలకు చరిత్రాత్మక దినస్థావంగా చెప్పవచ్చునని,స్వతంత్ర భారతదేశంలో ఎవ్వరు చేయని సాహసం మన తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చేసారని అన్నారు. బ్రిటీష్ పాలనలో 1931 లో చేసిన కులగణన తప్ప 2025 వరకు కులగనన జరగలేదని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను సమానంగా చూస్తుందని, గత ప్రభుత్వంలో ఉన్నత వర్గాలదే ఆధిపత్యం కొనసాగిందని అన్నారు.

## చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు

**అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దు**

**తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని చదువుకోవాలి**

**ఇష్టపడి చదివి మీరు అనుకున్న గోల్ సాధించాలి**

**సోషల్ మీడియాను అవసరం ఉన్న వరకు మాత్రమే వాడుకోవాలి**

**ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యం ఏర్పరచుకొని క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలి**

**ములుగు ఎస్ఐ విజయ్ కుమార్**



**అక్షర విజేత గజ్వేల్:**

తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ములుగు విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు,ఈవిటీజింగ్,గుడ్ టచ్, బాడ్ టచ్, సైబర్ నేరాలు, సోషల్ మీడియాల వల్ల కలిగే నష్టాల గురించి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి ములుగు ఎస్ఐ విజయ్ కుమార్, మరియు గజ్వేల్ షీటీమ్ బృందం, భరోసా సెంటర్ సిబ్బంది.అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ములుగు ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూమహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్ ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది.మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు.ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు,పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ పుష్పలత, ఉపాధ్యాయులు, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు -ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య,కానిస్టేబుల్ మహేష్, ములుగు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యాశాఖకు వెంటనే బడ్జెట్ 7నుంచి 15 కేటాయించాలని ఏబీవీపీ డిమాండ్




**అక్షర విజేత, కుత్బుల్లాపూర్:**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మేడ్చల్ జిల్లా మైసమ్మగూడ శాఖ అధ్వర్యంలో అసెంబ్లీలో ప్రవేశపెట్టినటువంటి విద్యారంగ బడ్జెట్ 7.53 శాతం ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కన్వీనర్ రేగోడ్ నగేష్ మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా విద్య వ్యవస్థలో మాత్రం ఎలాంటి మార్పు లేదు.విద్యార్థులేమో పాడుబడ్డ బంగ్లాలో పురుగుల అన్నం తిని బ్రతుకుతున్నారు కానీ మీరు మాత్రం ఏసీ కారులో ఏసీ రూమ్ లో నాణ్యమైన బసుమతి అన్నం తినడం ఎంతవరకు న్యాయం ఇది.మార్పుకోసం విద్యార్థుల భవిషత్తుకోసం ప్రభుత్వం చేసే పనులో 7.57 శాతం బడ్జెట్ ఇవ్వడం చాలా బాధాకరమైన విషయం.కనీసం కార్పొరేట్ లోనో ప్రైవేట్ లోనో ఉద్యోగం చేసుకుందాం అంటే అటు ఫీ రెంబర్సుమెంట్ స్కాలర్షిప్ రాక సర్టిఫికెట్స్ తీసుకోలేక విద్యార్థిలు జీవితాలు ఆగామైపోతున్నాయ్.ఎక్కడ చూసిన విద్యార్థుల జీవితాలు పాఠశాలలో నుంచి విశ్వవిద్యాలయ వరకు ప్రభుత్వం చలగటమాడుతున్నాయ్.ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సవరించి 15% నిధులు విద్యారంగానికి కేటాయించాలి అలాగే పెండింగ్ లో ఉన్న బకాయలను కూడా విడుదల చేయాలి అని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ మృత్యుంజయ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగేంద్ర భాగ్యనగర కార్యవర్గ సభ్యుడు వివేక్ తదితరులు కార్యకర్తలు వినయ్,కొండల్,శివ తదితరులు పాల్గొన్నారు.



## కోరుగంటి చందర్ పాదయాత్రకు సంఘీభావం తెలిపిన మార్కూక్ మండల బిఆర్ఎస్ నాయకులు



**అక్షర విజేత గజ్వేల్ :**

కాంగ్రెస్ 15 నెలల పాలనలో సాగునీరు, తాగు నీరు ఇవ్వకుండా అటు రైతులను, ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని రామగుండం మాజీ శాసనసభ్యుడు,పెద్దపల్లి జిల్లా బీఅర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆరోపించారు. గోదావరి కన్నీటి గోస పేరుతో గత ఆరు రోజులుగా కోరుకంటి చందర్ మహా పాదయాత్ర చేపట్టారు. ఈ మహా పాదయాత్ర శనివారం రోజున మార్కుక్ మండలం గణేష్ పల్లి గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఎన్నికల ముందు అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి గతం బిఆర్ఎస్ ప్రభుత్వం పైన తప్పుడు ప్రచారం చేసి అబద్ధపు పునాదుల పైన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని ఘాటుగా విమర్శించారు. గత ప్రభుత్వం నిర్మించిన కాలేశ్వరం,మేడిగడ్డ, కుంగిందని అబద్ధం ప్రచారం చేసి ఇప్పుడు రైతులకు,ప్రజలకు సాగునీరు తాగునీరు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. అనంతరం పాదయాత్రగా వచ్చిన బిఆర్ఎస్ నేతలకు మర్కూక్ మండల బిఆర్ఎస్ నేతలు పండ్లు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ బి.ఆర్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి,మర్కూక్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పందు గౌడ్, మాజీ జడ్పిటిసి ఏంబరి మంగమ్మ రామ చంద్రం,మాజీ వైస్ఎంపీపీ మంద బాల్ రెడ్డి, మండల ఎంపీటీసీల పోరం మాజీ అధ్యక్షుడు కృష్ణ యాదవ్, మండల బీసీసీఎల్ అధ్యక్షుడు మ్యకల కనకయ్య ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్, గణేష్ పల్లిమాజీ సర్పంచ్ మంజుల శ్రీరాములు,అంగడి కిష్టాపూర్ మాజీ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ, రాములు గౌడ్, నరసన్నపేట మాజీ సర్పంచ్ మాధవి, రాజి రెడ్డి, చేబర్తి మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్,మర్కూక్ మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్,మాజీ సర్పంచ్ గడ్డం ప్రసాద్,దామారకుంట మాజీ సర్పంచ్ గాయత్రి బాల్ నర్సయ్య ఉపసర్పంచ్లు, వార్డ్ మెంబర్లు,బిఆర్ఎస్ నాయకులు,పత్తిబాబు,సంతోష్,కర్ణాకర్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్నాకు వెళ్లే వారిని ముందస్తు అరెస్ట్ చేయటం అక్రమం

**అక్షర విజేత, మోర్తాడ్.**



హైదరాబాదులో ఇంద్ర పార్క్ వద్ద కార్మికుల సమస్యలపై శనివారం ధర్నా ఉండడంతో సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులను ముందస్తుగా అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించడం అప్రజాస్వామికమని, అక్రమంగా అరెస్ట్ల చేయడాన్ని ఖండిస్తున్నామని సిపిఎంఎల్ నాయకులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశంలో భావ స్వేచ్ఛను అణిచివేయాలని చూస్తే తగిన గుణపాఠం చెప్తామని వారు అన్నారు. ముందస్తు అరెస్ట్ అయిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు సారా సురేష్ ఉట్నూర్ బాలయ్య, బి అశోక్ లను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

## బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు






**జిల్లా ఎస్పీ కె నారాయణరెడ్డి**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులపై సమీక్ష నిర్వహించి, గతంలో నమోదు అయి పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించారు.ఇట్టి సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో బెట్టింగ్, జూదం, ఇతర అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యతతో తీసుకుని త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళలపై జరిగే నేరాలు, పిల్లలపై అఘాయిత్యాలు, సైబర్ నేరాలకు సంబంధించి వేగంగా దర్యాప్తు జరిపి న్యాయం కల్పించాలన్నారు.రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రమాదాలకు కారణాలు విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో కళాజాత బృందాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎర్రమట్టి ఇసుక, గుట్కా, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందిన సందర్భంలో వెంటనే దాడులు నిర్వహించి, కేసులు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల్లో సీసీటీవీ కెమెరాలపై అవగాహన కల్పించడానికి, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సీసీటీవీలు నేరాల నిరోధకతకు ఎంతగానో ఉపయోగపడుతాయి అని ఇట్టి విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాలో నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్, ఓపెన్ బుజింగ్, వాహనాల తనిఖీలు నిర్వహించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పెట్టి కేసుల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, నిత్యం నిఘా పెట్టి నేరాలను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.కేసులలో నిందితులకు త్వరగా శిక్షలు విధింపచేయించేందుకు కోర్ట్ మానిటరింగ్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.అనంతరం జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ప్రతి ఒక్క ఫంక్షనల్ వర్టికల్ గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, పరిగి డిఎస్పి శ్రీనివాస్, తాండూర్ డిఎస్పి బాల కృష్ణ రెడ్డి, డిసిఆర్‌బి డిఎస్పి జానయ్య, జిల్లా ఇన్స్పెక్టర్ లు , సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు, ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే బోధన్ జిల్లా హాస్పిటల్ సమయానికి రాని వైద్యులు... ప్రజల ప్రాణాలతో చెలగాటం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**




పేరుకే బోధన్ జిల్లా హాస్పిటల్ ఉందని ఈ ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు సమయ పాలన పాటించకపోవడంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని నిజామాబాద్ పార్లమెంట్ తెలుగు యువత బోధన్ ఇంచార్జ్ ఏతొండ రాజేందర్ ఆవేదన వ్యక్తంచేశారు. నిజామాబాద్ పార్లమెంట్ తెలుగు యువత బోధన్ ఇంచార్జ్ ఏతొండ రాజేందర్ మాట్లాడుతూ బోధన్ హాస్పటల్లో వైద్యులు వైద్యసేవలందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిబ్బంది తీరుపట్ల అసహనం వ్యక్తం చేశారు. హాస్పిటల్ కు వచ్చే ప్రజల కోసం పనిచేయకుండా ఏదో వచ్చామా హాజరయ్యామా అన్నట్లుగానే సాగిస్తున్నారని, పేదవాడు గవర్నమెంట్ హాస్పటల్ కి వెళ్లాలంటే భయపడుతున్నారని అన్నారు. ఈ ఆసుపత్రిలో పేద రోగులకు సరైన వైద్య సేవలు అందడంలేదని దీంతో వైద్యం కోసం వచ్చేపేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , తక్షణమే హాస్పటల్ కు సంబంధిత ఉన్నత అధికారులు బోధన్ గవర్నమెంట్ హాస్పిటల్ పై శ్రద్ధ చూపాలని కోరారు. సమయపాలన పాటించని వైద్యుల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఆసుపత్రిలో కొంతమంది డాక్టర్లు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## నేరగాళ్ల పట్ల ప్రతి మహిళా అప్రమత్తంగా ఉండాలి




**అక్షర విజేత, మోర్తాడ్.**

నేరగాళ్ల పట్ల మహిళలతోపాటు బాలబాలికలు అప్రమత్తంగా ఉండేలా మహిళా సంఘ సభ్యులు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ఐకెపి వ్యవసాయ విభాగం జిల్లా డిపిఎం మారుతి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో మండల సమైక్య ప్రత్యేక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మహిళలు చిన్నపిల్లలు అక్రమ రవాణా చేసి బొంబాయి, కలకత్తా వంటి పట్టణాలతో పాటు ఇతర దేశాలకు విక్రయిస్తున్నారని తద్వారా దుర్భర జీవితం గడుపుతున్నదని అయన పేర్కొన్నారు. నిరుపేద బలహీన వర్గాలకు చెందిన మహిళలను గుర్తించి వారి బలహీనతను ఆసరా చేసుకొని అక్రమ రావాణాకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై ప్రతి మహిళా సంఘ సభ్యులు సంఘ సభ్యులకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఐకెపి ఎపిఎం గంగాధర్ మాట్లాడుతూ ప్రతి మహిళకు మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మానవ అక్రమ రవాణా పై అప్రమత్తంగా ఉండే అంశంపై పూర్తి అవగాహన కల్పించడమే లక్ష్యంగా అలాగే భౌతిక కిడ్నాప్ రూపంలోనే కాకుండా సైబర్ రూపంలో కూడా మహిళలపై దాడులు జరుగుతున్నాయని అలాగే ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్ వాట్సాప్ ల ద్వారా మహిళలకు వేధింపులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.. ఐకెపి సీసీలు వివోఏలు, గ్రామ సమాఖ్య పాలకవర్గ సభ్యులు ప్రతి ఒక్క సభ్యురాలికి ఈ అంశంపై పూర్తి అవగాహన కల్పించాలని ఐకెపి ఏపీఎం గంగాధర్ కోరారు. మహిళలకు ఎలాంటి సైబర్ నేరాలు జరిగిన, బెదిరింపులకు పాల్పడిన వారిపై 1930 సైబర్ క్రైమ్ కాల్ సెంటర్ కు ఫోన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు రోజారాణి, సీసీలు, ఐకెపి సిబ్బంది, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ఇంటర్ విద్య అధికారితో పాటు పరీక్షల నిర్వహణ కమిటీని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యాధికారి కలెక్టర్ కు పుష్పగుచ్ఛమించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజియోదిన్, అస్లాం, హై పవర్ కమిటీ శ్రీనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యా అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా పరీక్షల విభాగంకు విద్యుత్ శాఖ, ఆర్టీసీ, ఆరోగ్యశాఖ, పోస్టల్, శాఖ, మున్సిపల్, గ్రామ పంచాయతీ విభాగాలు సహకరించాయని తెలియజేశారు. అలాగే జాయింట్ కలెక్టర్ కిరణ్ కుమార్ ఎప్పటికప్పుడు తమకు సహకరిస్తూ అన్ని విభాగాలను సమన్వయం చేసి తమను ఇంటర్ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసేందుకు ముందుకు నడిపించారని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా చాట్ కలెక్టర్కు కూడా ఇంటర్ విద్యాధికారి పుష్పగుచ్ఛమిచ్చి అభినందనలు తెలియజేశారు.

# బెట్టింగ్ యాప్ లను వెంటనే ఆన్లైన్లో నుంచి డిలీట్ చేయాలి

**– బెట్టింగ్ ఆప్ లను ప్రమోట్ చేస్తున్న సినీ నటులను అలాగే యూట్యూబర్లను అరెస్టు చేయాలని డిమాండ్**



**అక్షరవిజేత, జనగామ:**

బెట్టింగ్ యాప్ లను వెంటనే ఆన్లైన్లో నుంచి డిలీట్ చేస్తూ బెట్టింగ్ ఆప్ లను ప్రమోట్ చేస్తున్న సినీ నటుల పై అలాగే యూట్యూబర్లను అరెస్టు చేయాలని

బీసీ సంక్షేమ యువజన విభాగం జనగాం జిల్లా అధ్యక్షుడు పండుగ హరీష్ ముదిరాజ్ శనివారం జనగామ జిల్లా పరిపాలన అధికారి కలెక్టరేట్ ఏ.కే మన్సూరికు వినతి పత్రం అందించారు . ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న బెట్టింగ్ యాప్లను ప్రమోట్ చేస్తున్న యూట్యూబర్లను, సినీ పరిశ్రమ చెందిన నటీనటులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బెట్టింగ్ యాప్ ల వల్ల రేపటి ఈ దేశానికి ఎంతో ఉపయోగపడే యువత భవిష్యత్తును నాశనం చేస్తుందనీ ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేస్తుందన్నారు. ఎంతో ప్రాణ నష్టం జరుగుతుందన్నారు. ఈ ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను ఆన్లైన్లో లేకుండా చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి మరియు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు చిక్కుడు నాగేష్ , కుమార్ యాదవ్, నీల సాంబ , రజనీకాంత్, జి.సుందర్, ఐలేష్, శ్రీకాంత్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రెంతెనింగ్ అఫ్ఎల్ఎన్ యూసింగ్ ఏ.ఐ.టూల్స్ కార్యక్రమం



**అక్షర విజేత గజ్వేల్ :**

మర్కూక్ మండలం అంగడి కిష్టాపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్ట్రెంతెనింగ్ అఫ్ ఫ్ ఎల్ ఎన్ యూసింగ్ ఏ.ఐ.టూల్స్ కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా అధికారి భాస్కర్,మరియు మర్కూక్ మండల విద్యాధికారి వెంకటరాములు,చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది..ఈ కార్యక్రమంలో భాస్కర్, మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని వినియోగించుకొని ప్రభుత్వ పాఠశాలలో అద్భుతమైన ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు.మండల విద్యాధికారి వెంకట రాములు, మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని మండలంలో మొట్ట మొదటగా ఈ పాఠశాలలో ప్రారంభించిన%శీ%దుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ను అభినందించారు.అదేవిధంగా అతి త్వరలో మండలంలోని మరిన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ దుద్దెడ లక్ష్మి,రాములు గౌడ్, ఎస్ఎం సి చైర్మన్ బాల్రెడ్డి,ప్రధానోపాధ్యాయులు బాలకిషన్,ఉపాధ్యాయులు సంతోషి మాత,హారిక, చిన్నికృష్ణ, నవీన,శ్రావణి, అనూష,నిఖిత,చందన,కనక లక్ష్మి తదితరులు, పాల్గొన్నారు.



# భగత్ సింగ్ 94వ వర్ధంతి పోస్టల్ ఆవిష్కరణ




**అక్షర విజేత, మోర్తాడ్ :**

మండల కేంద్రంలోని పి డి ఎస్ యు, పి వై ఎల్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి పోస్టర్లను శనివారం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దయాళ్ సింగ్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి పెట్టుబడుదారి విధానానికి, కులత్వానికి, మతత్వానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాట చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ నాయకులు అరవింద్ సింగ్ నందిని పర్వీందర్ సింగ్ అరవింద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ కార్యాలయంలో పెండింగ్ ఉన్న కేసుల పై పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం

**నూతన టెక్నాలజీని అధికారులు సిబ్బంది అందిపుచ్చుకోవాలి ఏరోజుకు కారోజు అప్డేట్ కావాలి**
**కేసు నమోదైన వెంటనే నిందితులను అరెస్టు చేయాలి,**
**నిందితులను అరెస్టు చేసే విషయంలో ఎలాంటి జాప్యం ఉండకూడదు**
**ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి**

**అక్షర విజేత సిద్ధిపేట**

కమిషనర్ మాట్లాడుతూ నూతన టెక్నాలజీని అధికారులు సిబ్బంది అందిపుచ్చుకోవాలి ఏరోజుకు కారోజు అప్డేట్ కావాలి,కేసు నమోదైన వెంటనే నిందితులను అరెస్టు చేయాలి, నిందితులను అరెస్టు చేసే విషయంలో ఎలాంటి జాప్యం ఉండకూడదు, ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి. పదవ తరగతి పరీక్షల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలి, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలి, లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలి,

రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. సీసీటీఎంఎస్ డాటా ప్రతిరోజు మానిటర్ చేయాలి,నేను సైతం సీసీ కెమెరాలను జియో టాకింగ్ చేయాలి,2023,2024 సంవత్సరంలో పెండింగ్ ఉన్న కేసులలో అన్ని కోణాలుల్లో పరిశోధన చేసి కేసులు ఫైనల్ చేయాలని సూచించారు. దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు చేపట్టాలి రాత్రి సమయాలలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ అధికారులు సిబ్బంది నిరంతరంగా విధులు నిర్వహించాలి. డయల్ 100 కాల్ రావాలి వెంటనే రెస్పాండ్ అయి సాధ్యమైనంత త్వరగా సంఘటన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు.డయల్ 100 కాల్స్ పై అలసత్వం వహించవద్దు.

నాన్ బేలబుల్ వారెంట్ ఎన్ బి డబ్ల్యూ ఎస్ సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఫోన్లు పోయినట్లు నమోదైన ఫిర్యాదులలో వెంటనే ఫోన్లు రికవరీ చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు. ప్రతి అధికారి విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దు, విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశం లో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను,దుబ్బాక సీఐ శ్రీనివాస్,సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్,శ్రీధర్, శ్రీధర్ గౌడ్,ఏఓ యాదమ్మ, ఎస్ఐలు అపూర్వ రెడ్డి, కృష్ణారెడ్డి, బాలకృష్ణ, ఆసిఫ్, గంగరాజు, హరీష్, పరుశురామ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# హాసకొత్తూర్లో చలివేంద్ర ప్రారంభం



**అక్షర విజేత, మోర్తాడ్ :**

మండలంలోని హాసకొత్తూరు గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ జల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రాజ, శ్రీనివాస్ ఎస్సై అనిల్ రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసయ్య, జిల్లా కిసాన్ ఖేత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పడిగేల ప్రవీణ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రేవంతి గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, బద్దం రవి, గోపిడి లింగారెడ్డి, శ్రీకాంత్ ఏఎన్ఎం మమత, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 24 నుండి ఫిజిక్స్,ఎకనామిక్స్ మూల్యాంకనం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ఈనెల 24 నుండి ఫిజిక్స్, ఎకనామిక్స్ సబ్జెక్టుల మూల్యాంకనం ప్రారంభమవుతుందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ తెలియజేశారు. ఫిజిక్స్, ఎకనామిక్స్ అధ్యాపకుల ఆర్డర్ కాపీలను ఇంటర్ బోర్డు ఆయా కళాశాల లాగిన్లలో నిక్షిప్తం చేసినట్లు తెలియజేశారు. వెంటనే తమ అపాయింట్మెంట్ ఆర్డర్లను డౌన్లోడ్ చేసుకొని 24వ తేదీన ఉదయం పదిన్నర గంటలకు మూల్యాంకన కేంద్రంలో అధ్యాపకులు రిపోర్టు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, ఆయా గురుకుల కళాశాల ల ప్రిన్సిపాల్ లు వెంటనే ఫిజిక్స్, ఎకనామిక్స్ అధ్యాపకులను రిలీవ్ చేయాలని ఆదేశించారు. ప్రైవేట్ ప్రిన్సిపాల్ లు వెంటనే మూల్యాంకనం ఆర్డర్ కాపీలు వచ్చిన అధ్యాపకులను విధుల నుండి రిలీవ్ చేయనట్లయితే ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని ఇంటర్ విద్య అధికారి స్పష్టం చేశారు. స్పాట్ అప్పాయింట్డ్ లిస్టులో ఉన్న అధ్యాపకులను కూడా మూల్యాంకనం విధుల్లోకి తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యార్థి అధికారి తెలియజేశారు.

## కోర్టు ఆవరణలో ఆత్మ హత్యకు యత్నించిన వ్యక్తి




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

జిల్లా కోర్ట్ భవన ఆవరణలో ఓ వ్యక్తి కిరోసిన్ పోసుకున్న ఆత్మహత్యకు యత్నించిన ఘటన కలకలం రేపింది. శనివారం ఉదయం జిల్లా కోర్ట్ భవన ఆవరణలో నర్సింగ్ అని వ్యక్తి తన ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యయత్నం చేయగా అక్కడే ఉన్న కోర్టు సిబ్బంది అప్రమతమై ఒకటో పోలీస్ స్టేషన్కు సిబ్బందికి అప్పగించారు. ఈ సందర్భంగా ఆత్మహత్యకు యత్నించిన నర్సింగ్ మాట్లాడుతూ తన తండ్రి వ్యవసాయ శాఖలో పనిచేస్తూ మృతి చెందడం జరిగిందని, అయితే కారుణ్య నియామకలో తనకు రావాల్సిన ఉద్యోగం నా సోదరుడు ఇబ్బంది పడుతున్నాడని ఇప్పించడం జరిగిందన్నారు. తనకు ఉద్యోగం ఇప్పిస్తే కొంత డబ్బు ఇస్తానని నా సోదరుడు మాట ఇచ్చాడని, తాను డబ్బులు ఇవ్వాలని అడిగినా ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నాడని ఆవేదనతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. తాను ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నానని, ఉద్యోగం ఇప్పిచ్చిన తర్వాత నాకు డబ్బులు ఇయాల్సింది ఇవ్వకుండా చాలా ఇబ్బందులు గురి చేస్తున్నాడని, కోర్టు ఆవరణలో ఆత్మహత్య చేసుకుంటే న్యాయం జరుగుతుందని ఈ సంఘటనను పాల్పడినాలని ఆయన పోలీసులకు తన ఆవేదన గోడు వెల్లబోసుకున్నాడు.

# సిరిసంపదలు ఉన్న తెలంగాణని దోచుకోవడానికి కొందరు సిద్ధమవుతున్నారు

### యువత రాజకీయంగా సామాజికంగా చైతన్యం కావాలి
### మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హితవు



అక్షర విజేత గజ్వేల్:

రాష్ట్రంలో ఎండిన గోదావరి తల్లి కన్నీటి గోసను, కాళేశ్వరం నీళ్లు అందక పంటలు ఎండిన రైతన్నల గుండె కోతలను సమాజానికి తెలిపేందుకు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో రామగుండం నుంచి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వరకు దాదాపు 200 మందితో 180 కిలోమీటర్ల పాదయాత్ర గా వారం రోజుల పాటు కొనసాగి, శనివారం రోజున మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ గోదావరి గోస రామగుండం కాదు రాష్ట్రం అంతా తెలువాలనే సదుద్దేశంతో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్రతో రావడం సంతోషకరమని అన్నారు.




రాబోయే ఎన్నికల్లో సింగల్ గా అధికారంలోకి వస్తామని అన్నారు. తెలంగాణ ప్రజల కోసం ఎప్పటికైనా పోరాటం చేసేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని మేనిఫెస్టోలో ప్రవేశపెట్టని ఎన్నో సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలకు అందించామని అన్నారు. గతంలో రాష్ట్ర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకొని సంపద సృష్టించి దేశంలోని తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో ఉంచిన ఘనత బిఆర్ఎస్ పార్టీని కొనియాడారు. ఇప్పటికైనా రాష్ట్ర యువత రాజకీయంగా సామాజికంగా చైతన్యం అవ్వాలని మనోడు ఎవడు మందోడు ఎవడు అని ఆలోచించాలని అన్నారు.

## బాధలో ఉన్నమహిళా రైతుకు బీజేపీ అధ్యక్షుడి ఓదార్పు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

జిల్లాలో గత రాత్రి కురిసిన ఆకాల వర్షాల కారణంగా సిరికొండ మండలం కొండూరులో సుమారు 1200 ఎకరాల్లో, ధర్పల్లి మండలంలో వాడి, మద్దుల్ తండా సీతాయిపేట్ గ్రామాల్లో, నందిపేట, డొంకేశ్వర్ మండలాలలో వందల ఎకరాలో వరి పంట దెబ్బతిందని, హొన్నాజీపేట్, వాడి, గుడి తండాలో కోతకు వచ్చిన వందల ఎకరాల్లో చేతికి వచ్చిన వరి పంట నష్టపోవడంతో శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి పరిశీలించి నష్టపోయిన రైతులను ఓదార్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షానికి ధర్పల్లి మండలంలోని హొన్నాజీపేట్, వాడి, గుడి తండాలో రైతలు ఎంతో కష్టనష్టాలకోర్చి పండించిన వరి పంట తీవ్రంగా నష్టపోయారని, రైతులు కల్లాల్లో ఆర బెట్టిన వరి పంట వర్షాలకు తడిసి నష్టపోయారని తెలిపారు. బాధిత రైతులకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే ఎకరానికి 30వేల రూపాయలు నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతుల పక్షాన నిలబడి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి రైతులకు తగిన నష్టపరిహారాన్ని ఇవ్వాలని ఆయన కోరారు.



# రఘునాథ ఆలయ అభివృద్ధికి రూ.20 కోట్లు ఇవ్వండి

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

ఇందూర్ పట్టణంలో సుమారు వెయ్యి ఏళ్ల చరిత్ర గల శ్రీ రఘునాథ ఆలయం నేడు శిథిలావస్థకు చేరిందని, ఆలయ అభివృద్ధికి రూ. 20 కోట్లు ఇవ్వాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. శనివారం శాసనసభలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటంలో పాల్గొన్న దాశరథి కృష్ణమాచార్యులు,వట్టికోట ఆల్వారు స్వామి ఖిల్లా జైల్లో బందీలుగా ఉండి తమ రచనలు,కవిత్వాల ద్వారా తెలంగాణ ప్రజలను జాగృతం చేశారని గుర్తు చేశారు. మహనీయులు చారిత్రక ఆనవాళ్లు కలిగిన కోట ఇందూర్ ఖిల్లా అని అన్నారు. దాశరథి రాసిన నా తెలంగాణ కోటి రత్నాల వీణ అనే పదాలు ఆయన గడిపిన 8వ నెంబర్ గదిలో నేటికీ చెక్కు చెదరకుండా అలాగే ఉన్నాయన్నారు. ఎత్తనా ప్రదేశంలో కుర్నాపీఠం పై సీతారాములు ప్రత్యక్షమై భక్తులకు దర్శనం ఇస్తూ కనిపిస్తారన్నారు. ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో దేవాలయ భూమి కబ్జాకు గురి అవుతుందన్నారు. అక్కడే ఉన్న బొడ్డెమ్మ చెరువును మినీ ట్యాంక్ బండ్ పేరుతో గత ప్రభుత్వం రూ.22కోట్లనిధులు కేటాయించిన అభివృద్ధి జరగలేదన్నారు. ఆలయ ప్రాంగణంలో పవిత్రమైన కోనేరు,శ్రీరామ కల్యాణ వేదిక,దాశరథి మందిరం,గుడి గోపురం,పైకప్పు,గోడల మరమ్మతులకు,మంచి నీరు,మరుగుదొడ్ల ఏర్పాటుకు కనీసం రూ. 20 కోట్ల స్పెషల్ ఫండ్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## సిపిని కలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

నూతనంగా నియమితులైన నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ఐపిఎస్ ను రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నూడా చైర్మన్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశ వేణులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు . ఈసందర్భంగా వారితో పాటు ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, మాజీ కార్పొరేటర్ కొండపాక రాజేష్ పాల్గొన్నారు.




# గజ్వేల్ పోరు బాట పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్,
- జిల్లా ఉపాధ్యక్షుడు బబ్బురి మల్లేశం గౌడ్
- మండల బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్





అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన గజ్వేల్ పోరుబాట పాదయాత్ర సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం నుండి రాజ్ భవన్ వరకు నిర్వహిస్తున్న పాదయాత్ర శనివారం మూడవ రోజుకు చేరుకుంది.పాదయాత్రలో మర్కూక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్,జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం గౌడ్,మండల ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి,మండల బీసీ సెల్ అధ్యక్షుడు గచ్చు బాయ్ వెంకటేష్ గౌడ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ప్రజలకు అందుబాటులో లేకపోవడం బాధాకరమని,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుబాట పాదయాత్రలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొంటున్నారని,ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జితేందర్ రెడ్డి,క్రాంతి కుమార్, తిరుపతిరెడ్డి,కృష్ణ,బిక్షపతి,గోవర్ధన్,సుధాకర్, లక్ష్మణ్,కిషన్,మహేష్ గౌడ్,అశోక్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి

అక్షరవిజేత,పాపన్నపేట



స్నానం చేసేందుకు చెరువులోకి వెళ్లి ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి నీట మునిగి మృతి చెందిన సంఘటన మండల కేంద్రం పాపన్నపేటలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన కట్ట ఏసు (30) పశువులను మెపుతూ జీవితం గడుపుతున్నాడు.ఈనెల 20న పశువులను మేపేందుకు గ్రామ శివారులోకి వెళ్లాడు.పశువులు వచ్చిన ఏసు తిరిగి రాలేదు.చుట్టూ పక్కల గాలించిన ఆచూకీ దొరకలేదు.శనివారం పాత చెరువు వద్ద ఏసు దుస్తులు, చెప్పులు కనిపించడంతో చెరువులో గాలించగా మృతదేహం లభ్యమైంది.స్నానానికి వెళ్లిన ఏసు ప్రమాదవశాత్తూ నీట మునిగి మృతి చెందాడు.మృతుడి బంధువు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు నరేంద్రనాథ్ గౌడ్

అక్షరవిజేత,పాపన్నపేట



ఈనెల 27 నుండి 30 వరకు బీహార్ లో నిర్వహించనున్న జాతీయస్థాయి జూనియర్ బాయ్స్ కబడ్డీ పోటీలకు మెదక్ జిల్లా నుండి నరేంద్రనాథ్ గౌడ్ ఎంపికైనట్లు మెదక్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, సెక్రటరీ రమేష్ లు వెల్లడించారు. వికారాబాద్ లో నిర్వహించిన జాతీయస్థాయి పోటీలకు నరేంద్రనాథ్ ఎంపికై జాతీయస్థాయి పోటీలలో పాల్గొన నున్నట్లు వారు వివరించారు. నరేంద్రనాథ్ జాతీయస్థాయికి ఎంపిక కావడం పట్ల కబడి అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# అధ్యాపకులు వృత్తి నిబద్ధతతో పని చేయాలి

## జిల్లా ఇంటర్ విద్య అధికారి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు వృత్తి నిబద్ధత తో పని చేసి వారి భవిష్యత్ ను తీర్చి దిద్దాలను జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నూతన జూనియర్ అధ్యాపకులను జిల్లాలో నియమించిన సందర్భంగా జిల్లా ప్రభుత్వ అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఖిల్లా బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో డిఐఈవో రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో అధిక సంఖ్యలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లలో విద్యార్థులను చేర్పించి,వారికి కార్పొరేట్ విద్యకు ధీటుగా బోధిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యాపకుల సంఘం అధ్యక్షులు నర్సయ్యా మాట్లాడుతూ అధ్యాపక వృత్తి కి అవకాశం సాధించిన వారందరికీ అభినందనలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ శాయశక్తులా కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. లక్షలాది రూపాయలను వెచ్చిస్తూ ఇంటర్ విద్యను అభ్యసిస్తున్న వారిని ప్రభుత్వ కళాశాల ల వైపు మళ్లించేందుకు కృషి చేస్తూ మంచి విద్యాబోధనను అందించాలని ఆకాంక్షించారు. కళాశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యాపకులను జిల్లా ప్రభుత్వ అధ్యాపకుల సంఘం తరఫున సన్మానించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ ల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నయ్య, ప్రధాన కార్యదర్శి చంద్ర విట్టల్, ప్రిన్సిపాల్ లు కాలింగ్ పాషా,శ్రీనాథ్,రజియుద్దిన్ అస్లాం,గంగాధర్,ప్రభుత్వ అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి నారాయణ,మహిళా కార్యదర్శి పవన శ్రీ,సంయుక్త కార్యదర్శి సురేష్ బాబు,కోశాధికారి ప్రసాద్,సభ్యులు జాఫర్,ప్రకాష్,రఘునందన చార్యులు,సురేష్,శంకర్,అరవింద్ పలువురు సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు. సర్వీస్ కమిషన్ ద్వారా నియమితులైన 46 మంది ప్రభుత్వ జూనియర్ అధ్యాపకులు జిల్లాలోని పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధుల్లో చేరారు. వీరందరూ ప్రభుత్వ అధ్యాపకుల సంఘంలో చేరుతున్నట్లు జిల్లా అధ్యక్షులు నర్సయ్యా ప్రకటించారు.

# ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం ని సద్వినియోగం చేసుకోవాలి



**అక్షర విజేత గణపురం:**

గణపురం మండలం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు ఎల్ విజయలక్ష్మి అన్నారు. గణపురం మండలం చేల్పూరుగ్రామపంచాయతీలోశనివారం ఎల్ఆర్ఎస్ పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అద్భుతమైన అవకాశాన్ని కల్పించిందని ఎల్ఆర్ఎస్ కట్టే ఫీజుపై 25 శాతం రాయితీని ప్రకటించింది అన్నారు. ప్రజలందరూ ఎల్ఆర్ఎస్ కట్టి తమభూములనుక్రమబద్ధీకరించుకోవాలని ఆమె కోరారు. ఎవరికైనా ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ సంప్రదించాలన్నారు. ఎల్ ఆర్ఎస్ కట్టడం వల్ల భవిష్యత్తులో బిల్డింగ్ పర్మిషన్లు సులభంగాతీసుకోవచ్చు అన్నారు.మార్చి 31 వరకు మాత్రమే 25 శాతంరాయితీ అవకాశం ఉందని కావున ప్రజలందరూ గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నరేష్, ఎంపీడీవో భాస్కర్, టీపిఓ సునీల్, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కమిషనర్ కార్యాలయంలో సిద్దిపేట తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలు ఆవిష్కరణ





**అక్షర విజేత సిద్దిపేట**

సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం వయోవృద్ధులకు సంబంధించిన చట్టాల గురించి ఏర్పాటు ఫ్లెక్సీలను ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా సరే తల్లిదండ్రులను వయోవృద్ధులను పోషించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కన్న తల్లిదండ్రులను పోషించవలసిన బాధ్యత కన్న కొడుకులు మరియు కూతుర్లపై ఉంటుందన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను జీవితంలో మరవకూడదని తెలిపారు. వాళ్లు మనకు జన్మనిచ్చారు కాబట్టి మనం. ఈ సమాజంలో ఒక విలువలతో బతకడం జరుగుతుందన్నారు.

తల్లిదండ్రులను దైవ స్వరూపులు వారిని బాధపెట్టకూడదు, తల్లిదండ్రులు కంటతడి పెడితే పిల్లలకు శాపంతగులుతుందని తెలిపారు. ఎవరైనా వారి పిల్లలు తల్లిదండ్రులను సరిగా చూడకపోతే ఆ తల్లిదండ్రులు నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇచ్చినచో వారి పిల్లలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. వారు వినని పక్షంలో 2007 చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కే రమేష్, టాస్క్ జిల్లా అధ్యక్షులు, రాయపోల్ నర్సయ్య టాస్క్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డాక్టర్ ఎస్ భూమయ్య టాస్క్ జిల్లా ప్రధాన కార్యదర్శి. మరియు రిటైర్డ్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ కార్డు ఉన్న కూలీలందరికి పని కల్పించాలి....మామడ ఎంపీడీవో



**అక్షరవిజేత మామడ:**

వేసవికాలంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలీకి పని కల్పించాలని ఎంపీడీవో సుశీల్ రెడ్డి అన్నారు. శనివారం మామడ మండలంలోని కొరిటికల్ గ్రామంలో చేపడుతున్న ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు. కూలీల హాజరు రిజిస్టర్, మాస్టర్లు, కొలతలు తనిఖీ చేశారు. అనంతరం నర్సరీని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయనతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ రాజలింగం, తదితరులు ఉన్నారు.

# సీనియర్ సిటిజన్ సమస్యను పరిష్కరించిన సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను

**అక్షర విజేత సిద్దిపేట**



దాసరి రామలింగం తండ్రి లక్ష్మీనారాయణ, వయస్సు 78 సంవత్సరాలు, రిటైర్డ్ టీచర్, నివాసం నంగునూరు అతను తన రిటైర్డ్ అయిన డబ్బులతో ఒక సంవత్సరం క్రితము నంగునూరు గ్రామ శివారులో కారంపూరి వైకుంఠం వద్ద ఒక్క ఎకరం స్థలము మరియు నడవడానికి బాటను డబ్బులు ఇచ్చి కొనుగోలు చేసినాడు. రెండు నెలల క్రితం దాసరి రాజలింగంకు ఇచ్చిన బాటను వైకుంఠం అల్లుడు వేముల రమేష్ తండ్రి వెంకటయ్య, నివాసం పెద్ద సముద్రాల అతను జెసిబి తో బాటలోనుండి నడవకుండా మొత్తం గుంతలు తీసినాడు ఎవరికి చెప్పినా సమస్య పరిష్కరించకపోవడంతో ఫిర్యాది దాసరి రాజలింగం సిద్దిపేట రూరల్ సీఐ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు ఇచ్చినాడు రూరల్ సీఐ శ్రీను సీనియర్ సిటిజన్ యొక్క సమస్యను పరిష్కరించాలని.

ఉద్దేశంతో ఎలాంటి జాప్యం లేకుండా అదే రోజు సంఘటన స్థలానికి వెళ్లి బాటలో గుంతలు తీసిన స్థలాన్ని పరిశీలించి వైకుంఠం మరియు వేముల రమేష్ ను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి వెంటనే బాటలో ఉన్న గుంతలు పూడ్చివేయించినారు. ఇప్పుడు ఫిర్యాది అదే బాటలో నుండి నడుస్తున్నాడు. త్వరగా సమస్యను పరిష్కరించినందుకు ఫిర్యాది అయినా దాసరి రామలింగం ఈరోజు రూరల్ సీఐ శ్రీను కలవడానికి వచ్చేటప్పుడు శాలువా, స్వీట్స్ తీసుకుని వచ్చినాడు. తన సమస్యను పరిష్కరించిన రూరల్ సీఐ శ్రీనుకు కృతజ్ఞతలు తెలిపి శాలువా స్వీట్స్ ఇవ్వడానికి ప్రయత్నించగా సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను సీనియర్ సిటిజన్ అయిన రాజలింగాన్ని శాలువతో ఘనంగా సన్మానించి స్వీట్స్ అందజేశారు.ఈ సందర్భంగా రామలింగం మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బంది లేకుండా తన సమస్యను త్వరగా పరిష్కరించిన సిద్దిపేట పోలీసులను అభినందించారు.

# నేడు ఎస్ ఎల్ ఎన్ మ్యాంగో కస్టమర్ మేళ!

## ఎస్ఎల్ఎన్ మ్యాంగో ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై ,ఎండి జలగం, రాకేష్!!

**అక్షర విజేత, శివంపేట.**






శివంపేట మండల కేంద్రంలోని చెంది గోమారం గ్రామము మధ్యలో ఎస్ ఎల్ ఎన్ మ్యాంగో గ్రూప్ ప్రాజెక్ట్ కస్టమర్ మీద ఉందని ఎస్ ఎల్ ఎన్ మ్యాంగో ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై, ఎండి జలగం రాకేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ యాజమాన్యం ఇప్పటివరకు 26 వెంచర్లు పూర్తిచేసుకుని, 35,000 మంది కస్టమర్ల ఆనందాన్ని చూడగలిగింది అని ఎస్ ఎల్ ఎన్ మ్యాంగో ఎండి జలగం రాకేష్ అన్నారు. నగరానికి చెందిన త్రిబుల్ ఆర్ కు లోపల హెచ్ఎండిఏ పరిధిలోని ఎస్ ఎల్ ఎన్ మ్యాంగో వెంచర్ ప్రారంభించడం జరిగిందని, ఈ వెంచర్ సిరి సంపదలతో కూడుకున్న వెంచర్ అని గుర్తు చేశారు. భూమి ధర నానాటికి పెరుగుతూనే ఉంటుంది కానీ తగ్గదని గుర్తు చేశారు. అనంతరం ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై మాట్లాడుతూ ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ ఏర్పాటు చేసిన ప్రతి వెంచర్ ప్రభుత్వ అనుమతితో కూడిన వెంచర్లే దానిలో ఎలాంటి అనుమానం లేదని అన్నారు. ఎస్ ఎల్ ఎన్ ప్రాజెక్టులో ఏ ప్లాట్ కొనుక్కున్న ప్రతి కస్టమర్ కి మూడు గ్రాముల బంగారం గిఫ్టుగా ఇస్తున్నాము అని అన్నారు. ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ ఏ వెంచర్ కూడా ఎఫ్ టి ఎల్ జోన్ కానీ బఫర్ జోన్లో కానీ ఉండవు ఏ కస్టమర్ కూడా భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదు అని ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీలో పెట్టుబడి మీ పిల్లల భవిష్యత్తు బంగారు బాటలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ యాజమాన్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ప్రపంచ జల దినోత్సవం వేడుకలు..

**విద్యార్థులకు బహుమతులను అందజేసిన ప్రిన్సిపాల్ హార్జిత్ కౌర్**

**అక్షర విజేత:చిగురుమామిడి:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ లో ప్రపంచ జల దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నీటి సంరక్షణ గురించి ఉపన్యాసాలు నాటికలు ప్రదర్శించారు.ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ నీటి సంరక్షణ ఆవశ్యకత గురించి వివరించి ఈ సంత్సరం గ్లేషియర్ ప్రిజర్వేషన్ సంత్సరంగా పాటిస్తారని వివరించారు.నీరు లేనిదే సమస్త జీవ కోటికి మనుగడ లేదని,అవసరానికి మించి వాడుతూ నీటిని వృథా చేస్తున్నామని,నీటిని వృథా చేయకూడదని విద్యార్థులకు పిలుపునిచ్చారు.విద్యార్థులు చేసిన వివిధ కృత్యలకు సంబంధించి ప్రిన్సిపాల్ హార్జిత్ కౌర్ విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్లు షురూ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

నిజామాబాద్ బార్ అసోసియేషన్ 2025-26 వార్షిక ఎన్నికలకుగాను నామినేషన్ల ప్రక్రియ శనివారం ప్రారంభమైంది.తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఉత్తర్వుల మేరకు ఏర్పాటు అయిన నిజామాబాద్ బార్ అసోసియేషన్ అడ్ హాక్ కమిటీ ఛైర్మన్ ఆకుల రమేష్,సభ్యులు బాస రాజేశ్వర్,జి. నరసింహ రెడ్డి,శ్రీహరి ఆచార్య ల ఆదేశాల మేరకు ఎన్నిక అధికారులుగా నియమితులైన సీనియర్ న్యాయవాదులు జె.వెంకటేశ్వర్,ఆర్.ఎస్.ఎల్ గౌడ్ జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ ఎన్నికల కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించారు. ఎన్నికల అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం బార్ ప్రధాన కార్యదర్శి పదవికి సీనియర్ న్యాయవాది బట్టు మానిక్ రాజు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. క్రీడల కార్యదర్శిగా మంజిత్ సింగ్,కార్యవర్గ సభ్యునిగా మద్దెపల్లి శంకర్ నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు వారు తెలిపారు. మార్చి 26 వరకు నామినేషన్ పత్రాలను స్వీకరిస్తామని వివరించారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన సీపీ సాయి చైతన్య



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పోలీస్ కమీషనర్ సాయి చైతన్య తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ల పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్షా సరళి పరిశీలించారు. పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ ఎస్ యాక్ట్ -2023 అమలులో ఉంటుందని,అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా పోలీస్ శాఖ పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని,ఎవ్వరూ కూడా అవకతవకలకు పాల్పడవద్దని ప్రతీ ఒక్కరు కష్టపడి చదివి టైమ్ మేనేజ్మెంట్ చేసుకుంటూ పరీక్షలు రాయాలని కోరారు. విద్యార్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు రావాలని అన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. అలాగే స్పార్ట్ వాల్యేషన్ జరుగుతున్న నిర్మల హృదయ స్కూల్ సందర్శించి పరిశీలించారు.సీపీ వెంట టౌన్ సిఐ శ్రీనివాస్ రాజ్, బందోబస్తు సిబ్బంది ఉన్నారు.

# శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు విరాళాలు అందజేత

అక్షర విజేత ,గణపురం:



గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతా రామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు గణపురం మండల కేంద్రానికి చెందిన మోటపోతుల శివ శంకర్ గౌడ్ మాజీ ఎంపీటీసీ 50 కేజీల బియ్యాన్ని అదేవిధంగా లత జ్యువలరీ నిర్వహకులు మూర్తి సన్స్ జ్యూవెలరీ నిర్వాహకులు న్యూ సీతారామ లారీ ట్రాన్స్పోర్ట్ నిర్వాహకులు, భవాని హెూమ్ నీడ్స్ నిర్వాహకులు, సోమేశ్వర మెడికల్ స్టోర్ నిర్వాహకులు, రామాలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకి బియ్యాన్ని రామాలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ కిఅందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

అక్షరవిజేత,పాపన్నపేట



ఉరి వేసుకుని ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన ఊట్ల భువనేశ్వరి (33) గత కొంతకాలంగా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది. అదే విషయమై తరచూ ఇంట్లో బాధపడుతుండేది. శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కాసేపటికి ఇంట్లోకి వచ్చిన కుటుంబీకులు గమనించి చికిత్స నిమిత్తం అంబులెన్సులో మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యుడు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి భర్తతోపాటు ఇద్దరు కుమారులున్నారు.తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# గోపంపల్లి గ్రామాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్

**బిచ్కుంద మున్సిపాలిలో గోపన్ పల్లి గ్రామాన్ని కలపవద్దని గ్రామస్తుల ఆందోళన**
**గ్రామస్తుల అభిప్రాయాన్ని సేకరించిన అధికారులు**





అక్షర విజేత బిచ్కుంద

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీగా మారితే అందులో గోపన్ పల్లి గ్రామాన్ని కలిపే ప్రసక్తే లేదని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. దీంతో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి శనివారం గోపన్ పల్లి గ్రామాన్ని సందర్శించారు. బిచ్కుంద మున్సిపాలిటీగా ఏర్పడితే గోపన్ పల్లి గ్రామాన్ని అందులో ఉంచాలా వద్దా అనే అంశంపై గ్రామస్తుల అభిప్రాయాలను అధికారులు సేకరించారు. గ్రామస్తులు మున్సిపాలిటీలో కలిపేదే లేదని కళాకండిగా తేల్చి చెప్పారు. ఒకవేళ బిచ్కుంద మున్సిపాలిటీలో గోపన్ పల్లి గ్రామాన్ని కలిపితే పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకోలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తమ నివేదికలను జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామని వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద తహసిల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో గోపాలకృష్ణ, గ్రామ ప్రజలు యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పి, నవీన్ గుప్తా !!



అక్షర విజేత,శివంపేట.

రంజాన్ మాసం పర్వదినం సందర్భంగా శివంపేట మరియు గూడూరు గ్రామాల ముస్లిం సోదరులకు శివంపేట గ్రామంలో గల మజీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన శివంపేట మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఈ కార్యక్రమంలో గూడూరు శివంపేట మౌలి సాబ్ లు శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్ దావూద్ భాయ్ ప్రభు లింగం గౌడ్ మల్లేష్ యాదవ్ రిపోర్టర్ అజీజ్ బాయ్ దేవుని బోయిన కృష్ణ కములయ్య గారి వెంకటేష్ బిజిలిపురం సత్తయ్య షేక్ అలీ వజ్జె శ్రీనివాస్ సరిగారి నారాయణ సంఘని శ్యాంసుందర్ అన్వర్ బాయ్ మహమ్మద్ షబ్బీర్ బాయ్ సద్దాం బాయ్ ఈసారపు రాజు గౌడ్ శ్రీనివాస్ గౌడ్ బాసంపల్లి నర్సింలు సరిగారి హరికృష్ణ కొడకంచి రమేష్ గౌడ్ దొడ్లే సాయి రోహిత్ అరిగి నాగరాజు మహేష్ యాదవ్ కార్తీక్ యాదవ్ గౌడగూడెం ప్రవీణ్ వర్ధన్ ఇసుగారి మధు వంజరి సాయి మాధవచారి సంఘని భరత్ సంఘని కుమార్ మ్యాస ఆంజనేయులు నిఖిల్ కొత్తపేట నిశాంత్ సల్మాన్ భాయ్ మరియు భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు నవీన్ గుప్తా అభిమానులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయండి..

# అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం పక్షాన ఆదుకుంటాం..



అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :



చందుర్తి మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం కురిసిన అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం పక్షాన ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి అన్నారు. ఈ సందర్భంగా పంట పొలాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.
అనంతరం మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి మాట్లాడుతూ మండలంలోని సనుగుల గ్రామంతో పాటు దేవుని తండా, జలపతి తండా ప్రాంతంలో రాళ్ల వర్షం కురిసి వరి పంట దెబ్బతినడం జరిగిందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం జరిగి రైతులు నష్టపోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మండలంలోని అన్ని గ్రామాలలో పంట పొలాలను పరిశీలించి నష్టపరిహారాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అధికారులతో కలిసి సందర్శించి నష్టాన్ని అంచనా వేయాలని కోరడం జరిగిందన్నారు. పంట నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు నష్టపరిహారాన్ని అందించడం కోసం కృషి చేస్తామని, రైతులెవరు అధైర్య పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, గొట్టే ప్రభాకర్, ఏఎంసీ డైరెక్టర్లు ఇందూరి మధు, ఈసరి శ్రీనివాస్, అమర బండ సాయి, కరీం, లచ్చిరెడ్డి, కృష్ణ, కిసాన్ సెల్ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి, నేతికుంట జలపతి, ఏగోళం శ్రీనివాస్, సురేందర్ రావు, జవ్వాజి నాగరాజు, బొడిగే అనిల్, పృథ్వి, రాదారపు రాజు, బీరయ్య, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పర్యాటకరంగ అభివృద్ధికి కృషి చేయండి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**అసెంబ్లీలో పర్యాటక శాఖ మంత్రికి పలు సూచనలు**
**మిడ్ మానేరు - బోటింగ్, నాంపల్లి గుట్ట రోప్ వే ఏర్పాటు**
**పర్యాటక కేంద్రాలుగా పలు దేవాలయాలు**







అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పర్యాటక అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పలు అభివృద్ధి సూచనలను అసెంబ్లీలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లారు.

**మిడ్ మానేరు-బోటింగ్..**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మిడ్ మానేరు జలాశయాన్ని పూర్తిస్థాయిలో బోటింగ్ మరియు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. జిల్లాలోని ప్రధాన ప్రదేశాల్లో ఒకటైన మిడ్ మానేరు, అనేక మంది పర్యాటకులను ఆకర్షించేలా మార్పులు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

**నాంపల్లి గుట్ట, రోప్ వే...**

ప్రముఖ పవిత్ర స్థలమైన నాంపల్లి గుట్టపై రోప్ వే ఏర్పాటు చేసి, ఈ ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. రోప్ వే ఏర్పాటుతో భక్తులకు సులభంగా దర్శన భాగ్యం కలిగే అవకాశం ఉండటంతో పాటు, పర్యాటక అభివృద్ధికి బలమైన ప్రోత్సాహం లభించనుందని అన్నారు.

**హరిత హెూటల్ ఆధునికీకరణ...**

పెండింగ్ లో ఉన్న హరిత హెూటళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రత్యేకంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థాన స్థలంలో నడుస్తున్న హరిత హెూటళ్లను ఆధునికీకరించి మెరుగైన వసతులు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**అనుబంధ దేవాలయాల అభివృద్ధి...**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాలను మరింత అందంగా అభివృద్ధి చేయడంతో పాటు అనుబంధ దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని కోరారు. ముఖ్యంగా మామిడిపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం, సనుగుల శ్రీ గోవిందరాజుల స్వామి ఆలయం, రుద్రంగి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, పోతారం లోని శ్రీ లొంక రామేశ్వర స్వామి ఆలయం, నాగారం శ్రీ సీతారామ ఆలయం, మన్నెగూడెం, భీమారంతో పాటు వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ఇతర గుట్టలపై వెలసిన దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com

